# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com





ఏప్రిల్ 11న ఒంటిమిట్టలో శ్రీ సీతారాముల కల్యాణానికి విస్తృత ఏర్పాట్లు


అనంతపురము | సంపుటి:02 | సంచిక:174 | ఆదివారం | మార్చి 02, 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Ananthapuramu, Eluru , Kadapa, Kakinada, Vijayawada, Circulated at AndhraPradesh & Telangana


# పాపారావు గారు ఈ పాపాలపై మీ మాటేమిటి...?



-మూడు సర్కిల్ లలో మూటలు మాయం అవుతుంటే...!!!

-కోటా బియ్యం కొల్లగొడుతుంటే కనిపించలేదా

-లేక కాసులేమైనా అప్ప జెప్పుతున్నారా..

-కానూరు లో కొట్టుకు చచ్చిన దిక్కులేక పోయే..

-తాడి గడపలో తన్నుకు చచ్చిన చలించక పోయే...

-ఎండియూ వాహనాలే యథేచ్ఛగా తరలిస్తుంటే..

-వేల తన్నులు తన్నుకు పోతుంటే...

-అడ్డరోడ్డు నుండి అడ్డ దారిలో తరలివెల్తుంటే..

-వడ్లమూడి నుండి వాటంగా వేరే రాష్ట్రాలకు పంపిస్తుంటే...

-విజిలెన్స్ వేరే ధ్యాసలో ఉందా..

-ఏఎస్ఓ లు ఏ లెక్కలు సరిచూస్తున్నారో మరి...

-అక్రమ వ్యాపారం కోసం నువ్వా నేనా అంటుంటే..

-మంత్రి గారి ముమ్మర తనిఖీలు ముగిసినట్లేనా...

-ఈ మాయదారి గాళ్ల మాయలు మితి మీరి పోతుంటే ..

-ఈ అక్రమ దందాను ఆపే వారెవరు...?

(రామమోహన్ రెడ్డి, సంపాదకులు)

"మాయమైపోతున్నాడమ్మా మనిషన్నవాడు మచ్చుకైనా లేడు చూడు మానవత్వం వున్నవాడు నూటికో కోటికో ఒక్కడే ఒక్కడు నూటికో కోటికో ఒక్కడే ఒక్కడు యాడ వున్నాడో కాయాన్ని కంటికి కానరాడు నిలువెత్తు స్వార్ధము నీడలగొస్తుంటేచెడిపోక ఏమైతదమ్మ చెడిపోక ఏమైతదమ్మ ఆత్మీయ బంధాల ప్రేమ సంబంధాల దిగ జారుతున్నాడో యమ్మా అవినీతి పెను ఆశ అంధకారంలోనే అవినీతి పెను ఆశ అంధకారంలోనే చిక్కిపోయి రోజు శిధిలమౌతున్నాడు. ఇనుప రెక్కల డేగ విసిరినా పంజాకు కోడి పిల్లై చిక్కి కొట్టుకుంటున్నారు ఉట్టికి స్వర్గానికి అందకుండా తుదకు అస్థిపంజరామయ్యి అగుపించను న్నాడు కదిలే విశ్వము తన కనుసన్నల్లో నడుమ కనుబొమ్మలుఎగరేసి కాలగమనము లోనకుక్క నక్కలా దైవ రూపాలుగా కొలిచి పంది నందిని జూస్తే పడి మొక్కుతుంటాడు చీమలకు చక్కర పాములకు పాలోసిజీవకారుణ్యమే జీవితం అంటాడు

మిగతా 2లో

## 'ఆశా'లకు రాష్ట్ర ప్రభుత్వ ఆసరా




-గ్రాట్యూటీ చెల్లింపునకు గ్రీన్ సిగ్నల్..

ఒక్కొక్కరికి రూ.1.5 లక్షలు లబ్ది

-180 రోజుల ప్రసూతి సెలవుకు అంగీకారం

-పదవీ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంపు

-ఆరోగ్య శాఖ సమీక్షలో కీలక నిర్ణయాల అమలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

-రాష్ట్రంలోని 42,752 మంది ఆశా వర్కర్లకు చేకూరనున్న లబ్ధి

-సిఎం నిర్ణయం పట్ల హర్షాన్ని వ్యక్తం చేసిన మంత్రి సత్యకుమార్

2లో

## బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇచ్చాం

-గత ఐదేళ్లలో రాష్ట్రంలో ఏ ఒక్కరి మొహంలో చిరునవ్వు లేదు

-గత పాలకులు అడవి పందుల్లా రాష్ట్రాన్ని దోచుకుతిన్నారు

-పేదరికం లేని సమాజమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది

-మే నెల నుంచి తల్లికి వందనం, ఉగాది నుంచి పీ4కు శ్రీకారం

-జూన్ నాటికి డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయు పోస్టులు భర్తీ చేసి పోస్టింగులిస్తాం

-ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

-చిత్తూరు జిల్లా జి.డి. నెల్లూరులో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ

-జి.డి. నెల్లూరులో 2 వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తామన్న సీఎం చంద్రబాబు





ప్రజాభూమిప్రతినిధి,చిత్తూరు జిల్లా, జి.డి. నెల్లూరు

బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇచ్చామని , రాష్ట్ర ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వ పాలన సాగుతోందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో ఏ ఒక్కరి ముఖాల్లో చిరునవ్వు లేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అందరూ సంతోషంగా ఉన్నారని అన్నారు. చిత్తూరు జిల్లా జి.డి. నెల్లూరులో పింఛన్ల పంపిణీలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. బీసీ కాలనీలో గీత కార్మికుడు వాసు, ఎస్సీ కాలనీలో వసంతమ్మ ఇంటికి వెళ్లి స్వయంగా పెన్షన్ అందజేశారు. అనంతరం పేదల సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. గత పాలకులు రాష్ట్రాన్ని అడవి పందుల్లా దోచుకుతిన్నారని, . రూ. 10 లక్షల కోట్ల అప్పుల భారం ప్రజలపై మోపా రని ఆవేదన వ్యక్తం చేశారు.

మిగతా 2లో




కనిపించిన నెలవంక...

-నేటి నుంచి రంజాన్ మాసం

## ఖనిజ అక్రమ తవ్వకాలపై ఉక్కు పాదం...

-ప్రభుత్వ పనులకు టీజీ ఎండీసీ నుంచే ఇసుక సరఫరా

-మైనర్ మినరల్స్ బ్లాక్‌ల వేలానికి టెండర్లు పిలవండి..

-గనుల శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని,




ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమన్నారు. గనుల శాఖపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. తొలుత గత నెల రోజులుగా తీసుకున్న చర్యలతో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడిన విధానాన్ని, పెరిగిన ఆదాయాన్ని అధికారులు సీఎంకు వివరించారు.

మిగతా 2లో

## పోసాని కృష్ణమురళికి స్వల్ప అస్వస్థత

- జైలు నుంచి ఆసుపత్రికి తరలింపు

2లో



ప్రజాభూమి

## పోసాని కృష్ణమురళికి స్వల్ప అస్వస్థత

ప్రజాభూమిప్రతినిధి,అన్నమయ్య జిల్లా

అన్నమయ్య జిల్లా రాజంపేట సబ్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న సినీ నటుడు పోసాని కృష్ణ మురళి స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. ఉదయం నుంచి ఛాతిలో నొప్పి ఉందని చెప్పడంతో జైలు సిబ్బంది రాజంపేట ఆసుపత్రికి తరలించారు. పోసానికి ఈసీజీ, వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు. వైద్యుల సూచనల మేరకు ఛాతినొప్పికి మెరుగైన వైద్యపరీ



క్షల కోసం కడప రిమ్స్‌కు తరలించారు. ఉదయం ములాఖత్‌లో పోసాని మురళికృష్ణను వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి కలిసి పరామర్శిం చారు. ఆయన బయటికి వచ్చిన కాసేపటికి పోసాని ఛాతిలో నొప్పిగా ఉందని చెప్పినట్లు జైలు సిబ్బంది తెలిపారు.

# పాపారావు గారు ఈ పాపాలపై మీ మాటేమిటి...?

మొదటిపేజీ తరువాయి

తొడ పుట్టిన వాళ్ళ ఉరవతలకినెట్టి కులమంటూ ఇలా మీద కలహాల గిరి గీసిఇ రువైదు పైసలగరొత్తులు కాల్చి అరవైదు కోట్ల వారములడుగుతాడు దైవాల పేరుతో ఛంద్దలకై గండ భక్తి ముసుగు తొడిగి భలే పోజు పెడతాడు యుక్తి పేరా నరుడు రక్తిలో రాజై రాకాసి రూపాన రంజిల్లుయూ తున్నాడు అవసరాలకు మనిషి సృష్టించి రూపాయి చుట్టూ తిరుగుతున్నాడమ్మా రూపాయి కొరకు ఏ పాపానికైతేమి వొడిగట్టే నదిగో చూడమ్మా కోటి విద్యలు కూటి కోసమన్నది పోయి కోట్లకు పరిగెత్తి కోరికలు చెలరేగిమా యమైపోతున్నాడమ్మా మనిషన్నవాడు మచ్చుకైనా లేడు చూడు మానవత్వం వున్న వాడు మానవత్వం వున్నా వాడు మానవత్వం వున్నవాడు"అని ఎర్ర సముద్రం లో ఛాలా చక్కగా చెప్పిన విదంగా నేడు మనిషి బ్రతుకు కోసం ఇంకొకరి బ్రతుకును బజారున పడివేస్తున్న సంఘటనలు చోటు చేసుకుంటున్న చేతకాని అసమర్ధ అధికార వ్యవస్థ ఆమ్యామ్యాలకు అలవాటు పడి ఏమాత్రం ఆలోచన చేయ కుండా అట్లే ఉండి పోతోంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదవాడి ఆకలి తీర్చడానికి కోటా బియ్యాన్ని ప్రవేశ పెట్టి ప్రతి నిరుపేద ఆకలి చావులు లేకుండా ఉండాలని చేస్తోంది.కానీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పేదల పొట్టకొట్టి కేటుగాళ్ళు కోట్లు గడిస్తూ పబ్బం గడుపుకుంటున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు.

ఎన్నో సంవత్సరాలుగా ఈ అక్రమ దందా జరుగుతున్న అడ్డుకునే నాధుడు లేక పోవడం గమనార్హం. నెల మొదటి రోజు నుంచి 20వ తేదీ వరకు రేషన్ బియ్యం ఎండియు వాహనాల ద్వారా ,డీలర్ల నుండి నేరుగా సంచులు కూడా మార్చకుండా మాఫీయా గాళ్ళు మాయం చేస్తున్నట్లు బట్టబైలు అవుతున్న సంబంధిత అధికారులు తమ సంచులు నిండాయ లేదా అన్నది మాత్రమే చూసు కుంటున్నట్లు సరిపోతుంది. బెజవాడ నగరంలో ఓ రాంబాబు, ఓ కృష్ణ లంక సుబ్బరావు,ఓ దుర్గా ప్రసాద్ లు కాకుండా గురుమూర్తి ,గురునాదం ,ఫణి ఇలా ఒకరు ఇద్దరు కాదు పదుల సంఖ్యలో పగలు రాత్రి తేడా లేకుండా పరాయి రాష్ట్రాలకు పక్కా ప్రణాళిక తో పంపుతున్న ఈ అధికార వ్యవస్థ పట్టి పట్టనట్లు వ్యవహరిస్తుండటం చూస్తే ఈ వ్యవస్థ లు ఎంత దిగజారి పోయాయో అర్థమవుతోంది. కేవలం బెజవాడ పట్టణ పరిధిలో ప్రతినెల వందల టన్నుల రేషన్ బియ్యం తరలిస్తుంటే మూడు సర్కిల్ లు ఉన్నా ముగ్గురు ఏ ఎస్ ఓ లు ఉన్నా వీరితో పాటు విజిలెన్స్ ,ఎన్ఫోర్స్ మెంట్ ,పోలీస్ ,రెవెన్యూ శాఖ, ఆపై డిఎస్ ఓ లు ఉన్నా దర్జాగా పొలిమేర దాటిస్తూ పొరుగు రాష్ట్రాల ద్వారా పొరుగు దేశాలకు పంపి పచ్చనోట్లతో జేబులు నింపుకుంటుంటే ఎవరికి పట్టనట్లు మౌనంగా ఉంటున్నారంటే వీరేనా ప్రజా రక్షకులు అనే అనుమానం కలుగుతోంది.

ఎన్ని ప్రభుత్వాలు మారినా పేదవాడి అకలిపై ఆటలాడుతున్నారే తప్ప వారికి పట్టేదన్నము పెట్టె వారు లేక పోవడం బాధాకరం. కూటమి ప్రభుత్వం వచ్చాక పౌర సరఫరాల శాఖా మంత్రి, ఉపముఖ్య మంత్రి కాకినాడ వెళ్లి సీజ్ ద షిప్ అన్నారే తప్ప ఆరునెలల గడిచిన తరువాత అంతా సరా మాములే అన్నట్లుగా ముడుపులు ఇస్తే ఏ ప్రభుత్వం కూడా ఏమి చేయలేదు అన్న చందాన బియ్యం మాఫీయా గాళ్ళు ముచ్చటించుకుంటుంటే మారింది ప్రభుత్వమే కానీ మాఫీయా మాత్రం మామూలుగానే ఉందని పేద ప్రజలు వాపోతున్నారు

# ‘ఆశా’లకు రాష్ట్ర ప్రభుత్వ ఆసరా

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆశా వర్కర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీపి కబురు అందించారు. వారు ఎప్పటినుంచో కోరుతున్న ప్రయోజనాల అమలుకు కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రజలు,ఆరోగ్య సంరక్షణ వ్యవస్థకు మధ్య వారధులుగా నిలిచే ఆశాల ఆకాంక్షలను నెరవేర్చేందుకు పచ్చజెండా ఊపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయంతో గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే 37,017 మందికి, పట్టణ ప్రాంతంలో పని చేసే 5,735 మంది ఆశా వర్కర్లకు లబ్ధి చేకూరనుంది. ఆరోగ్య శాఖపై జరిగిన సమీక్షలో సీఎం నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల ముందు ఆశాలకు ఇచ్చిన హామీ మేరకు సీఎం ఆమోదముద్ర వేశారు. గ్రాట్యుటీ చెల్లింపు ఏ విధంగా ఉండాలనే దానిపై వివిధ రాష్ట్రాల్లోని ఆశా వర్కర్లకు అందజేస్తున్న వేతనాలు, పదవీ విరమణ అనంతర ప్రయోజనాలు, తదితరాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం పట్ల వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. సిఎం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయమనీ , వైద్య ఆరోగ్య రంగంపై ఆయనకున్న చిత్తశుద్ధికిది నిదర్శనమనీ మంత్రి హర్షాన్ని వ్యక్తం చేశారుగ్రాట్యూటీ అమలుఆశా వర్కర్లకు గ్రాట్యుటీని అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా ఆశా కార్యకర్తలకు గ్రాట్యూటీ అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తోంది. 30 ఏళ్ల పాటు సేవల్లో ఉన్న ప్రతి ఆశా కార్యకర్తకు గ్రాట్యూటీ కింద రూ.1.50 లక్షల వరకు లబ్ధి చేకూరుతుంది. గ్రాట్యూటీ అమలు చేయాలని వారు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు వారి డిమాండ్‌ను పరిగణలోకి తీసుకుని అమలుకు నిర్ణయం తీసుకున్నారు.

ఈ విధంగా గ్రాట్యూటీ చెల్లింపు మరే రాష్ట్రం, కేంద్ర పాలిత ప్రాంతాల్లో కూడా అమల్లో లేదు.180 రోజుల ప్రసూతి సెలవులు మంజూరుఆశా వర్కర్లకు గతంలో ప్రసూతి సెలవుల సమయంలో వేతన చెల్లింపు ఉండేది కాదు. ఇప్పుడు సుమారు 180 రోజుల ప్రసూతి సెలువులను పని దినాలుగా పరిగణలోకి తీసుకుని వేతనం చెల్లింపునకు సీఎం అంగీకరించారు. ఈ నిర్ణయం ద్వారా 6 నెలల పాటు ప్రసూతి సెలవుల్లో ఉన్నప్పటికీ ఈ జీతం అందుతుంది. ప్రసూతి సెలవులు పొందిన వారు రూ.60 వేల మేర ప్రయోజనం పొందుతారు.అత్యధిక జీతం ఇస్తున్న ఏకైక రాష్ట్రం2019 కి ముందు కూడా ఆశా వర్కర్‌లను చంద్రబాబు ఆదుకున్నారు. 2018లో పనిరిత్యా వారికి అవసరమైన స్మార్ట్ ఫోన్‌లను అందించడం, ఏఎన్‌మ్‌ల నియామకంలో అర్హత ఉన్న వారికి ప్రాధాన్యత, రేషన్ కార్డులు, ఎన్టీఆర్ వైద్య సేవ, ఉద్యోగ విరమణ వయసును 60 ఏళ్లకు పెంచడం వంటి ప్రయోజనాలను కల్పించారు. ఉద్యోగ విరమణ అనంతరం వృద్ధాప్య పెన్షన్‌కు కూడా అర్హత కల్పించారు. ఈ తరహా సేవలు అందిస్తూ ఐదు రకాల కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారికి ఉత్తరప్రదేశ్‌లో రూ.750, హిమాచలప్రదేశలో రూ.2,000, రాజస్థాన్‌లోరూ.2,700, పశ్చిమ బెంగాల్, ఢిల్లీలో రూ.3,000, హర్యానా, కర్ణాటకలో రూ.4,000 కేరళలో రూ.5,000, సిక్కింలో రూ.6,000, తెలంగాణలో రూ.7,500 చొప్పున నెలవారీ వేతనం అందిస్తున్నాయి. ఆశాలకు ఏపీ ప్రభుత్వం నెలకు రూ.10,000 చొప్పున జీతం చెల్లిస్తోంది. ఇది దేశంలోని అన్ని రాష్ట్రాలకంటే అత్యధికం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్య మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ మరియు సీనియర్ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశం లోఈ నిర్ణయం తీసుకున్నారు.గ్రాట్యుటీ చెల్లింపుకు ఆదేశాలు ఇవ్వడానికి ముందు, వివిధ రాష్ట్రాలలో ఆశా కార్యకర్తలకు అందిస్తున్న ప్రయోజనాలను, వేతనాలు, పదవీ విరమణ అనంతర ప్రయోజనాలు మొదలైన వాటిని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. గ్రాట్యుటీ చెల్లింపు ఆశా కార్యకర్తల డిమాండ్లలో లేదు. ప్రభుత్వం చిత్త శుద్ధితో ఈ ప్రయోజనం కల్పించింది.ఆశా వర్కర్ల దీర్ఘకాలిక డిమాండ్లను తీర్చినందుకు ఆరోగ్య మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇచ్చాం

మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం ఒక్కో అడుగు ముందుకు వేస్తున్నాం. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునేందుకు చిత్తశుద్ధితో ప్రతి నిమిషం పనిచేయడంతో పాటు నేతలను, అధికార యంత్రాంగాన్ని అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు. కేవలం 9 నెలల్లో రూ. 6 లక్షల 50 వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చామని తద్వారా 5 లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని చెప్పారు. పింఛన్ల పంపిణీతో పేదల కళ్లలో ఆనందంమన దేశంలో ఒక్క పెన్షన్ల కిందే ప్రతి నెలా 64 లక్షల మందికి ఏడాదికి రూ. 33 వేల కోట్లు వెచ్చిస్తోంది ఏపీ ప్రభుత్వమే. గత ప్రభుత్వంలో ముక్కుతూ మూలుగుతూ పింఛన్లు ఇచ్చారు. రూ. 200 పింఛన్ని రూ. 2 వేలు చేసింది నేనే. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు రూ. 3,000 పింఛను రూ 4000 వేలు చేశాను. డయాలసిస్ రోగులకు రూ. 10 వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమైన వారికి రూ. 15 వేలు పింఛను ఇస్తూ మానవత్వాన్ని నిరూపించుకున్నాం. ప్రతి నెలా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇచ్చినట్టే పింఛన్లూ అందిస్తున్నాను. ప్రతి నెలా ఒకటిన ఉదయం 10 గంటలకే 80 శాతం పింఛన్లు పంపిణీ పూర్తి చేస్తున్న అధికార యంత్రాంగాన్ని అభినందిస్తున్నాను. సూపర్ సిక్స్ తో పేదల జీవితాల్లో వెలుగులు పేదల జీవితాల్లో వెలుగు రావాలి. వారు ఆనందంగా ఉంటే చూడాలన్నదే నా కోరిక. గత ప్రభుత్వ పాలన చూశాం . రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. అడవి పందుల్లో తిన్నంత తిని నాశనం చేసి పోయారు. నాలుగో సారి ముఖ్యమంత్రి అయిన నాకే ఏమీ అర్థం కాలేదు. ఒక్కో అడుగు ముందుకు వేస్తున్నాం, అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తున్నాం. గత ప్రభుత్వం పెట్టిన రూ. 24 వేల కోట్ల బకాయిలు తీర్చాం. గతంలో ఎన్నడూ లేని విధంగా 9 నెలల్లోనే 12.92 శాతం వృద్ధి రేటు సాధించాం. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం లక్ష్యంగా రూ. 3 లక్షల కోట్లతో బడ్జెట్ తెచ్చాం. ఈ ఏడాది జూన్ నాటికి డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి పోస్టింగులు ఇస్తాం. మే నెలలో తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎందరు పిల్లలు ఉంటే అందరికి రూ.15 వేలు జమ చేస్తాం. అన్నదాత సుఖీభవ కింద అర్హులైన ప్రతి రైతుకూ ఏటా రూ. 20 వేలు ఇస్తాం. మత్సకారులకు రూ. 20వేలు ఆర్థిక సాయం అందిస్తాము. రూ. 5 కే అన్న క్యాంటీన్ల ద్వారా పేదలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నాం. ఇప్పటికే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం.పీ4తో పేదరిక నిర్మూలన పేదరిక నిర్మూలన లక్ష్యంగా ఈనెల 30వ తేదీ ఉగాది నుంచి పీ4కు శ్రీకారం చుట్టబోతోన్నాం.

పేదరిక నిర్మూలన విషయంలో ప్రజల అభిప్రాయాలు, ఆలోచనలను తీసుకుని P4 విధానాన్ని అమలు చేస్తాం. ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న 10 శాతం మంది...అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూతను ఇవ్వడం ద్వారా పేదలకు ఆర్థికంగా బలోపేతం చేయవచ్చు. వైసీపీ తప్పుడు విధానాలతో రాష్ట్రాన్ని దోచుకుతింటే ఎన్డీఏ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రతి ఒక్క రూపాయి పేదలకు ఖర్చు చేస్తోంది . నేను చెత్త నుంచి సంపద తయారుచేస్తే గత పాలకులు చెత్త మీద పన్ను వేశారే కానీ ఇంటి ముందు చెత్త తీయలేదు. గత ఐదేళ్లలో ఒక్క గ్రామంలోనూ సిమెంటు రోడ్డు వేయలేదు. గోకులాలూ నేను కట్టించినవే . 9 నెలల్లో 20 వేల కిలోమీటర్లు రోడ్ల మరమ్మతులు చేసి గుంతలు పూడ్చాం. ఇప్పుడిప్పుడే నిలదొక్కుకుంటున్నాం. ప్రజలు మెచ్చే విధంగా మెరుగైన పాలన అందిస్తాం. అమరావతి పనులు పట్టాలెక్కాయి. పోలవరం పనులు వేగంగా జరుగుతున్నాయి. ప్రతి ఇంటిపై సోలార్ వెలుగులు రాబోతున్నాయి. ప్రజలందరూ తమ ఇళ్లపై సౌర విద్యుత్ ఉత్పత్తి చేస్తే విద్యుత్ బిల్లుల భారం ఉండదు. ప్రతి ఇల్లూ నెలకు 200 యూనిట్లు ఉత్పత్తి చేసుకునే అవకాశం ఉంది. ఇంటికో ఎంట్రప్రెన్యూర్ రావాలి. పేద, మధ్య తరగతి ప్రజలకు వైద్య ఖర్చులు భారంగా మారాయి. మధ్య తరగతి ప్రజలకు రూ. 2 లక్షల 50 వేలు వైద్య బీమా సౌకర్యం కల్పిస్తాం. పేదలకు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా రూ. 25 లక్షల వరకూ వైద్య ఖర్చులకు సాయం చేస్తాం. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ ఇల్లు, మంచినీటి కుళాయి , మరుగుదొడ్లు, కరెంటు , దీపం కింద గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలన్నదే నా లక్ష్యం. డ్వాక్రా సంఘాలతో మహిళల ఆర్థిక స్థితిగతులు మరింత మెరుగుపరుస్తాం. చిత్తూరు జిల్లాలో సాగు, తాగు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటాం.. జిల్లాలో హార్టికల్చర్, డెయిరీ పెరిగింది. మామిడి ఆధార పరిశ్రమలు పెట్టి ఉపాధి కల్పిస్తాం . కేంద్ర నిధులనూ ఇతర అవసరాలకు మళ్లించిన వారి విషయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలి. ప్రజలను నేను కోరేది ఒక్కటే. ఏ పార్టీ వల్ల లాభమో ప్రజలు ఆలోచించాలి. కులం, మతం, ప్రాంతాల వారీగా విభజించే వారితో రాష్ట్రానికి చేటు తప్పించి ఉపయోగం లేదని సీఎం చంద్రబాబు అన్నారు.

## పలాస హైవేపై గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి

ప్రజాభూమి పలాస:

పలాస మండలం నెమలి నారాయణపురం గ్రామం సమీప జాతీయ రహదారిపై శనివారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి గుర్తు తెలియని వాహనం ఢీకొంది ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనదారునికి తీవ్ర గాయాలయ్యాయి విషయం తెలుసుకున్న నేషనల్ హైవే సిబ్బంది





ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు క్షతగాత్రుడు పాపారావు ( 32) నుఅ న ంత ర ం మెరుగైన చికిత్సకు శ్రీకాకుళం మెడికేర్ ఆసుపత్రిలో చేర్చారు అక్కడే చికిత్స పొందుతూ మృతి చెందాడని కుటుంబీకులు తెలిపారు.

## ఖనిజ అక్రమ తవ్వకాలపై ఉక్కు పాదం...

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఇసుక రీచ్‌ల్లో తవ్వకాలు, రవాణా, వినియోగదారులకు తక్కువ ధరకు ఇసుక సరఫరాపై అధికారులకు ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్‌తో పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేప్టటే పనులకు టీజీఎండీసీ నుంచే ఇసుక సరఫరా చేసేలా చూడాలన్నారు. పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టే నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీ ఎండీసీ ద్వారానే సరఫరా చేయాలని సీఎం ఆదేశించారు. సరైన ధరలకు ప్రభుత్వమే ఇసుక సరఫరా చేస్తే అక్రమంగా సరఫరా చేసే వారిపై వినియోగదారులు ఆధారపడరన్నారు. హైదరాబాద్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోందన్నారు. తక్కువ మొత్తంలో ఇసుక అవసరమైన వారు కొనుగోలు చేసేలా నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. గనుల శాఖ పరిధిలోని వివిధ ఖనిజాల క్వారీ లకు గతంలో విధించిన జరిమానాలు, వాటి వసూళ్లపైనా సీఎం అధికారులను ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన విధాన పరమైన నిర్ణయం త్వరగా తీసుకొని సమస్యను పరిష్కరించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న మైనర్ ఖనిజాల బ్లాక్‌ల వేలానికి వెంటనే టెండర్లు పిల వాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, టీజీఎండీసీ ఛైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్, ముఖ్యమంత్రి సలహాదారు (మౌలిక వస తులు) శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, రాష్ట్ర గనుల శాఖ డైరెక్టర్ కె.శశాంక, గనుల శాఖ కార్యదర్శి ఎన్.శ్రీధర్, టీజీఎండీసీ ఎండీ సుశీల్ కుమార్ పాల్గొన్నారు

## బొడ్డపాడు లో రాష్ట్రస్థాయి కాబట్టి పోటీలు

ప్రజాభూమి పలాస:



పలాస మండలం బొట్టపోడలు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు సర్వం సిద్ధమైంది బొడ్డపాడు యువజన సంఘం 71వ వార్షికోత్సవం సందర్భంగా నేడు రేపు డే & నైట్ కబడ్డీ పోటీలు జరగనున్నాయి విజేతలకు వరుసుగా రూ 40 వేలు రూ 30వేలు రూ 20 వేలు రూ 10వేలు తో పాటు జ్ఞాపికలు అందజేయనున్నారు ఈ కార్యక్రమంలో బొడ్డపాడు యువజన సంఘ అధ్యక్షుడు తామాడ క్రాంతి జై భీమ్ యువజన సంఘం అధ్యక్షుడు కిక్కర ఢిల్లీ రావు తదితరులు పాల్గొన్నారు..

## సీమలో వలసలు లేకుండా చూడాలన్నదే లక్ష్యం:లోకేష్



కర్నూలు : రాయలసీమలో వలసలు లేకుండా చూడాలన్నదే తమ లక్ష్యమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కర్నూలు జిల్లా మంత్రాల యంలో మంత్రి పర్యటించారు. శ్రీ రాఘు వేంద్ర స్వామి గురువైభవోత్సవాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. మార్చి 1వ తేదీ శనివారం నుంచి ఆరురోజుల పాటు ఈ ఉత్స వాలు జరగనున్నాయి. 6వ తేదీ శ్రీ రాఘువేంద్ర స్వామి జన్మదిన వేడుకలు జరగనున్నాయి. ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శ్రీ రాఘువేంద్ర స్వామి పీఠాన్ని అధిష్టించిన పరమ పవిత్ర రోజును పురస్కరించుకుని మఠం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థుల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 404వ పాదుకా పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొన్నారు. స్వామివారి ఆశీస్సులు పొందారు.


FORM IV (See Rule 8)

Statement about ownership and other particulars about newspaper

**PRAJABHOOMI** to be published in the first issue every year after the last day of February

1. Place of Publication : _ ANANTAPUR
2. Periodicity of its Publication : _____DAILY___________
3. Printer's Name :_ANKIREDDYPALLE RAMAMOHANREDDY___________
 Nationality : __INDIAN__ ___
 (a) Whether a citizen of India ? : _____ ____YES___________________
 (b) If a foreigner, the country of origin : _____ __N. A________________________
Address : H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001,
4. Publisher's Name : ________ANKIREDDYPALLE RAMAMOHANREDDY____
Nationality :_INDAIN____
______
 (a) Whether a citizen of India ? : ________YES ____________
 (b) If a foreigner, the country of origin :________N.A. ________
Address : .H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR,
ANANTAPURAMU-515001,
5. Editor's Name :__ANKIREDDYPALLE RAMAMOHANREDDY___________
 Nationality: _____INDIAN______
 (a) Whether a citizen of India ? : ____YES____
 (b) If a foreigner, the country of origin :______N.A.______
 Address : _.H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR,
 ANANTAPURAMU-515001,
6. Names and addresses of individuals who own the newspaper ANKIREDDY PALLE RAMAMOHANREDDY

and partners or shareholders holding More ______N.A______
than one per cent of the total capital.

I , ANKIREDDYPALLE RAMAMOHANREDDY, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Date : 29-2-2024.

Sd/. XXXXXX

ANKIREDDYPALLE RAMAMOHANREDDY, .
Signature of publisher...................... .

అక్టోబర్,



ప్రజాభూమి



## ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



శనివారం ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ విజయవాడలోని ఎస్ఆర్ఆర్–సీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్ష రాసేందుకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. వేసవి నేపథ్యంలో తాగునీటికి ఇబ్బంది లేకుండా తీసుకున్న చర్యలతో పాటు వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లతో పాటు అత్యవసర మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలతో పాటు భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. సిట్టింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకొని.. చీఫ్ సూపరింటెండెంట్‌తో సహా ఇన్విజిలేటర్లు, పరీక్షా విధులకు కేటాయించిన ప్రతిఒక్కరినీ క్షుణ్నంగా తనిఖీచేసి మాత్రమే లోపలికి అనుమతించాలన్నారు. పరీక్ష రాసే విద్యార్థులకు గదుల్లో గాలి, వెలుతురు బాగా ఉండేలా చూసుకోవాలని.. ఏమాత్రం ఇబ్బంది తలెత్తకుండా చూడాలన్నారు. ఇంటర్మీడియెట్ విద్య, పాఠశాల విద్య, రెవెన్యూ, పోలీస్, ప్రజా రవాణా, వైద్య ఆరోగ్యం, విద్యుత్, పోస్టల్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలన్నారు. శనివారం ప్రారంభమైన ఇంటర్ థియరీ పరీక్షలు మార్చి 20వ తేదీ వరకు 103 కేంద్రాల్లో జరుగుతాయని.. పరీక్ష పత్రాలను స్టోరేజ్ పాయింట్ల నుంచి పరీక్షా కేంద్రాలకు తరలింపు మొదలు ప్రతి దశలోనూ అప్రమత్తంగా వ్యవహరిస్తున్నట్లు వివరించారు.

**తొలిరోజు ప్రశాంతం:** తొలిరోజు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష ప్రశాంతంగా జరిగింది. తెలుగు/సంస్కృతం/హిందీ/ఉర్దూ పరీక్షకు 40,695 మందికి గాను 39,737 మంది హాజరయ్యారు. 958 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఎలాంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదు. నాలుగు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలతో పాటు పలు సిటింగ్ స్క్వాడ్స్ విధుల్లో పాల్గొన్నాయి.

## నిరంతర పర్యవేక్షణతో సజావుగా పెన్షన్ల పంపిణీ

### - క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిది,విజయవాడ:



రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిరంతర పటిష్ట పర్యవేక్షణతో ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ ప్రక్రియను సజావుగా చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ డి. జి.లక్ష్మీశ అన్నారు.ఎన్టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ.. విజయవాడ అర్బన్ పరిధిలోని మధురానగర్, మధ్యకట్ట ప్రాంతంలో పర్యటించి ప్రక్రియను పరిశీలించారు. ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందిస్తున్న తీరును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ శనివారం ఉదయం ఏడు గంటలకు పంపిణీని ప్రారంభించి, 2,29,913 పెన్షన్లకు రూ. 98.20 కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందని.. క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి పెన్షన్ల పంపిణీ సజావుగా సాగేలా కృషిచేస్తున్నారన్నారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు నిరంతరం ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారని.. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదారులకు ఇంటివద్దే పెన్షన్ మొత్తాన్ని అందించేలా చూస్తున్నట్లు తెలిపారు. మొదటిరోజు పూర్తిస్థాయిలో పంపిణీకి కృషిచేయడం జరుగుతోందని.. ఇంకా ఎవరైనా మిగిలియుంటే మూడో తేదీలోగా పూర్తిచేయనున్నట్లు వివరిం చారు. లబ్ధిదారుల ఇళ్ల వద్ద నుంచి 300 మీటర్ల కంటే ఎక్కువ దూరంలో పెన్షన్ పంపిణీ చేయాల్సి వస్తే అందుకు తగిన కారణాన్ని ఎన్‌టీఆర్ భరోసా మొబైల్ యాప్‌లో నమోదు చేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. క్షేత్రస్థాయి పర్యటనలో కలెక్టర్ వెంట డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.



## పెన్షన్లు పంపిణీ చేసిన పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్ సుధాకర్ నాయుడు

ప్రజాభూమి పోరుమామిళ్ల:

ఉదయమే ఇంటింటికి వెళ్లి పింఛన్లుఅందిస్తున్న టీడీపీ నేత పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచు యనమల సుధాకర్ నాయుడు అర్హులైన వారందరికీ శనివారం ఉదయం నుండి పింఛన్లు పంపిణీ చేయడంతో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు హర్ష భావం వ్యక్తం చేశారు.

## నిరంతర శ్రమ ద్వారా అత్యున్నత స్థానం చేరుకోవచ్చు


ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



నిరంతర శ్రమ ద్వారా అత్యున్నత స్థానం చేరుకోవచ్చుని జీవనజ్యోతి విద్యాసంస్థల అధినేత గురుదేవ్ రామిరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక రాయల్ కౌంటీలో రాణి తిరుమల దేవి కాలేజ్ ఆఫ్ సైన్సెస్ ఫేర్వెల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ తరుణేందు శేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఆయన మాట్లాడుతూ ఏదైనా ఇష్టంతో శ్రమించినప్పుడు అది ఎంత కష్టమైన పనైనా ఒక సంతోషకరమైన మూమెంట్ అందించి మనందరికీ ఉజ్వలమైన భవిష్యత్తు అందిస్తుందని కొనియాడారు. కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాల విద్య అయిపోయిన తర్వాత మీరందరూ ఉన్నత విద్యను అభ్యసించి తిరిగి కళాశాలకు ఒక గెస్ట్ గా రావడానికి కృషి చేయవలసిన బాధ్యత మీ పైన ఉందని తెలియజేశారు. పేరెంట్స్ యొక్క ఆశలను ఆశయాలను సాధించే దిశగా నిరంతర శ్రమ ద్వారా అది సాధ్యమవుతుందని ఆర్టిడి కళాశాల సేవకు మారుపేరుగా ఉందని కొనియాడారు. గురుదేవ్ రామ్ రెడ్డి మాట్లాడుతూ ప్రేమ, సంకల్పము, నిరంతర శ్రమ ద్వారా అత్యున్నత స్థానం చేరుకోవడానికి రానున్న తరాలకు మీరు మార్గదర్శిగా కావాలని అందుకు పట్టు వదలకుండా కృషి చేయాలని కొనియాడారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన అంకాల కొండయ్య మాట్లాడుతూ గురువులు రెండు రకాలుగా ఉంటారని వారిలో గురువులు, సద్గురువులని గురువులు విద్యార్థులకు పాఠ్యాంశాలలో ఉండే అంశాలను బోధిస్తారు సద్గురువులు పాఠ్యాంశాలే కాకుండా జీవిత పాఠాలు నేర్పించి సమాజంలో ఉన్నత స్థానంలోకి తీసుకుపోవడానికి కృషి చేస్తారని అలాంటి గురువులను మన కళాశాల అందిస్తుందని కొనియాడారు. అనంతరం కళాశాల విద్యార్థిని విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ , ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి, డైరెక్టర్ సుబ్బరాయుడు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ కలిగిన కాకినాడలో సామూహిక శ్రీమంతాలు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ఘనంగా సామూహిక సీమంతాలు రమణయ్యపేట దండుపుంతలో గిడుతూరి శ్రీను ఆధ్వర్యంలో గర్భిణీలకు సీమంతాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ శాసన సభ్యురాలు పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ గర్భిణీలకు సీమంతాలు చేయడం అనాదిగా వస్తున్న ఆచరమని అన్నారు. ఈ సీమంతాలు గర్భిణీలకు మానసిక భరోసాను కల్పిస్తాయన్నారు. తల్లి మానసిక ఆనందం పుట్టబోయే బిడ్డ మానసిక ఆనందం పై ప్రభావం చూపుతుంది కాబట్టి మంచి ఆలోచనలతో ఉండాలని అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్, కాలా శ్రీను, రాయుడు అనిల్ ,మాచవరపు సత్యనారాయణ, గొడవర్తి సందీప్, కాకరపల్లి ప్రతాప్, యాదగిరి సత్యనారాయణ, భవాని తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ మాసానికి ప్రత్యేక ఏర్పాట్లు- మసీదుల వద్ద ట్రాఫిక్, భద్రత, పారిశుద్ధ్య చర్యలు

**- తాగునీరు, విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి, ప్రతినిధి,విజయవాడ:



పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు ఆచరిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని.. ఈ నేపథ్యంలో మార్చి 2 నుంచి 30వ తేదీ వరకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.రంజాన్ మాసం ప్రారంభం నేపథ్యంలో చేయాల్సిన ఏర్పాట్లపై సమన్వయ శాఖల అధికారులకు దిశానిర్దేశం చేసేందుకు కలెక్టర్ లక్ష్మీశ శనివారం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, పోలీస్, విద్యుత్, మునిసిపల్, వైద్య ఆరోగ్యం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అగ్నిమాపక తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మసీదుల వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. తెల్లవారుజామునే ముస్లిం సోదరులు మసీదులకు వెళ్లి నమాజ్ చేస్తారని.. అందుకు తగ్గట్లు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని అవసరమైతే ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రార్థన సమయానికి ముందే తాగునీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఆటంకం కలగకుండా మసీదుల వద్ద విద్యుత్తు లైన్లను తనిఖీ చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పోలీస్ యంత్రాంగం మసీదుల వద్ద శాంతిభద్రతలను పర్యవేక్షించాలన్నారు. పెద్ద, చారిత్రక మసీదుల వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని.. ఆరోగ్య శిబిరాలను కూడా ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు ఆహార సామాగ్రి కొనుగోలు చేయడానికి దుకాణాలు అందుబాటులో ఉండేలా అనుమతులు మంజూరు చేయాలని కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. అగ్నిమాపక శాఖ అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రార్థనలు ఆచరించే ఉపాధ్యాయులు, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది, ఇతర ఉద్యోగులు గంట ముందే కార్యాలయాల నుంచి వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి అబ్దుల్ రబ్బాని, జిల్లా వక్ఫ్ బోర్డ్ ఇన్‌స్పెక్టర్ ఎండీ నూహూ అలీషా, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి తన మోసపూరిత నైజాన్ని చాటుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

### - మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బడ్జెట్ ప్రవేశపెట్టి మరోసారి తన మోసపూరిత నైజాన్ని చాటుకున్నారని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆరోపించారు. శనివారం స్థానిక దొరసాని పల్లె లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన 2025%–%2026 వార్షిక బడ్జెట్ అంతా అంకెల గారడి అన్నారు. మరోసారి చంద్రబాబు తన మోసపూరిత నైజాన్ని చాటుకుంటూ సూపర్‌సిక్స్ హామీలు సిక్ అయ్యాయి అని తెలిపారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేస్తామని చెబుతూనే బడ్జెట్‌లో కేటాయింపులు మాత్రం అరకొరగా చేశారన్నారు. ఈ రెండు పథకాల్లోనూ భారీగా లబ్ధిదారులను కోత పెట్టడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఆడబిడ్డ నిధి కింద 19 ఏళ్ల నుంచి 50 ఏళ్లలోపు మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. బడ్జెట్‌లో నిధులు ఎందుకు కేటాయించలేదన్నారు. ప్రజలు ప్రశ్నిస్తారేమోనన్న భయంతో కంటితుడుపుగా బడ్జెట్‌లో కేటాయింపులు చేసినట్లు స్పష్టమవుతోందన్నారు. చంద్రబాబు, లోకేష్ అధికారం కోసం ఎన్నికల ముందు ఓట్లు వేయించుకుని ఏరుదాటాక తెప్ప తగలేసిన చందాన వ్యవహరి స్తున్నారని మండిపడ్డారు. ఏటా జాబ్ క్యాలెండర్ ప్రస్తావన చేయలేదని, బడ్జెట్‌లో నిరుద్యోగ భృతి ఊసే మరచి పోయారని మండిపడ్డారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే యోగం ఈ ఏడాది కూడా లేనట్టేనని ఎద్దేవా చేశారు. రైతులు, మహిళలు, యువత, ఉద్యోగస్తులకు బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. గత ఎన్నికల సమయంలో జగన్ కన్నా ఎక్కువ సంక్షేమం అందిస్తామని నమ్మించి ఓట్లేయించుకున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు చివరకు మేనిఫెస్టోలో పెట్టిన హామీలనే అమలు చేయలేని పరిస్థితికి వచ్చారని, ఇది పేదల వ్యతిరేక బడ్జెట్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు శేఖర్, మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, కౌన్సిలర్ లు గరిశపాటి లక్ష్మీదేవి, సుబ్బారెడ్డి, సత్యం, నాగేంద్ర , గుర్రం లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ, నిష్పక్షపాతం, నిబద్దతతో సమాజాన్ని సుస్థిరంగా ఉంచండి

**- శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు కర్తవ్యం కీలకం**

**- ప్రజల ధన, మాన, ప్రాణాలు కాపాడడం, నిష్పక్షపాతంగా చట్టాన్ని అమలు చేయడం ప్రధాన విధి**

**- త్వరలోనే 6,100 కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేస్తాం**

**- హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత**

**- అనంతపురంలో శిక్షణ పొందిన ఎస్ సి టి ఎస్ఐల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న హెూంమంత్రి**

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము





నిజాయితీ, నిష్పక్షపాతం, నిబద్ధతతో సమాజాన్ని స్థిరంగా ఉంచండి.. శాంతి భద్రతల పరిరక్షణ కావిస్తూ, సమాజాన్ని సుస్థిరంగా ఉంచేలా కృషి చేయాలని రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత దిశా నిర్దేశం చేశారు. శనివారం అనంతపురంలోని పోలీసు శిక్షణ కళాశాలలో శిక్షణ పూర్తి చేసుకున్న 394 ఎస్ సి టి ఎస్సైల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ముఖ్య అతిథులుగా పాల్గొని ఎస్ సి టి ఎస్సైలకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర హెూంశాఖామాత్యుల ప్రసంగిస్తూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్త సారథ్యంలోని ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ తన మెరుగైన పనితీరుతో ప్రజలను ఆకట్టుకుంటోందన్నారు. నిరంతరం శాంతిభద్రతల పరిరక్షణ మొదలుకొని అనేక కఠిన సవాళ్లను ఎదుర్కొని ప్రజలకు మెరుగైన సేవలను అందించడంలో పోలీస్ శాఖ కృషి ఎనలేనిదని, అందుకు ముందుగా డిజిపిని, పోలీస్ శాఖను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు. అంతటి గొప్ప శాఖకు నేను హెూం మంత్రిగా ఉన్నందుకు గర్వపడుతూ, ఇంతటి అద్భుతమయిన అవకాశాన్ని నన్ను నమ్మి ఇచ్చిన ముఖ్యమంత్రికి మరోసారి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.“ఈరోజు 394 మంది సబ్–ఇన్ స్పెక్టర్ల పాసింగ్ అవుట్ పెరేడ్ కు ముఖ్య అతిథిగా హాజరైనందుకు చాలా సంతోషంగా ఉంది. విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకుని విధుల్లో చేరబోతున్న నూతన సబ్–ఇన్ స్పెక్టర్లందరికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను.

ఈరోజు మీ జీవితంలో ఒక ముఖ్యమైన రోజు. పోలీస్ శాఖలో కీలకమయిన అధికారాలు, భాద్యతలు కలిగిన సబ్– ఇన్ స్పెక్టర్లుగా మీరు ప్రవేశిస్తున్నారు. పోలీసు ఉద్యోగం మిగతా ఉద్యోగాల వంటిది కాదు. ఇందులో మీరు 24 గంటలు, వారానికి 7 రోజులు విధులలో ఉంటారు. మీకు కావలసిన గుణాలు నిజాయితీ, నిష్పక్షపాతం, బాధితులపట్ల సానుభూతి, విధిపట్ల నిబద్దత.. గౌరవప్రదమైన ఈ ఉద్యోగంలో మీరు సమాజాన్ని సుస్థిరంగా ఉంచి శాంతిభద్రతలు కాపాడే కీలక బాధ్యతలు కలిగి ఉంటారు. ప్రజల ధన, మాన, ప్రాణాలను రక్షించి, నేరాలను కట్టుదిట్టంగా అరికట్టడానికి, అలాగే చట్టాన్ని నిష్పక్షపాతంగా అమలు చేయడానికి మీరు సమర్థవంతంగా పనిచేయాల్సిన ఆవశ్యకత వుంది. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ, బాధితులకు న్యాయం చేయడం ద్వారానే వారికి భరోసా కలుగుతుంది. అప్పుడే మీరు మీ వృత్తికి న్యాయం చేసినవారవుతారనే విషయం గుర్తు పెట్టుకోవాలి” అన్నారు. ఇంకా హెూంమంత్రి “నూతనంగా సబ్– ఇన్ స్పెక్టర్లుగా శిక్షణ పూర్తిచేసుకున్న మీలో 97 మంది మహిళా సబ్– ఇన్ స్పెక్టర్లు ఉండటం సంతోషంగా వుందని అన్నారు. మహిళలు, చిన్నారులపై ఏ చిన్న నేరం జరగకుండా వారిని కాపాడే బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. “మారుతున్న నేర పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, అందుకు ధీటుగా మన ఆంధ్ర ప్రదేశ్ పోలీస్ శాఖ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ, నేరాలను నియంత్రిస్తూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ అత్యుత్తమ సేవలు అందిస్తున్నది. నేరాలను అరికట్టడంలో, చట్టాన్ని అమలు చేయడంలో చాలా ప్రగతి సాధించింది మన పోలీస్ శాఖ. దేశంలోనే ఏపీ పోలీసులకు ఒక ప్రత్యేకత ఉంది. నేడు రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా నేర రహిత సమాజస్థాపన కోసం మన ప్రభుత్వం పని చేస్తుంది. ఇందులో రాజీ ప్రసక్తే లేదు. నేర రహిత సమాజమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నాం. ప్రస్తుతం రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షించడం ద్వారా ప్రజలకు భరోసా కల్పించాల్సిన గురుతర భాద్యత ప్రధానంగా పోలీసు శాఖ పై వుంది.పోలీసులుగా మీరు ప్రజలకు, న్యాయపరమైన సమస్యల వలన ఆగిపోయిన కానిస్టేబుల్ నియామక ప్రక్రియను త్వరలోనే పూర్తి చేసి 6,100 కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని, పోలీసు వ్యవస్థలో అన్ని స్థాయిలలోని సిబ్బందికి సకాలములో పదోన్నతులు ఇవ్వడం ద్వారా వారిలో నూతన ఉత్తేజాన్ని నింపి ఆత్మవిశ్వాసముతో పనిచేసే వాతావరణాన్ని కల్పించి పోలీసు వ్యవస్థ ప్రతిష్టను పెంపొందించుటకు కృషి చేస్తున్నాముఅని హెూమ్ మంత్రి వెల్లడించారు. దేశంలోనే మునుపెన్నడూ లేని విధంగా బ్యాంకు ఖాతాల ద్వారా పోలీసు సిబ్బందికి ఉచిత ప్రమాద భీమా ఒక కోటి రూపాయలు, హెూంగార్డులకు రూ. 30 లక్షలు, మానిటరీ ప్రయోజనం కల్పించారన్నారు. పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల మెరుగైన ఆరోగ్యం కోసం హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. పోలీసుశాఖకు ప్రభుత్వం నుండి సంపూర్ణ సహకారం అందిస్తామని హెూం మంత్రి స్పష్టం చేశారు. మన రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాల సంక్షేమం కోసం పెద్దపీట వేసిందని, మీరు ఈ వర్గాలకు అండగా ఉంటూ వారి హక్కుల పరిరక్షణకు ప్రత్యేకంగా కృషి చేయాలని సూచించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త క్రిమినల్ చట్టాలు ప్రజలకు న్యాయాన్ని అందించడములో, ప్రజల భద్రతను పెంపొందించడములో, చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రయోజనకరంగా ఉన్నాయనీ, ఈ కొత్త క్రిమినల్ చట్టాల పట్ల మీరు సంపూర్ణ పరిజ్ఞానం, అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ, ఈరోజు నుండీ పదవీ విరమణ పొందే వరకు ప్రతిజ్ఞలోని అంశాలను మరువకూడదని, మానవ హక్కులను కాపాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలకు అనుగుణంగా పని చేయడాన్ని ఎప్పుడు మరువకూడదని, చట్టపరంగా పని చేయాలని, పోలీసు సేవలు అవసరమైన వారి పట్ల మరింత సానుభూతితో ఉండాలని, మారుతున్న నేరాలకు అనుగుణంగా మనము అప్ డేట్ అయ్యి వాటిని ఛేదించాలని సూచించారు. ప్రస్తుతం సైబర్ నేరాలు విస్తృతమయ్యాయి. ఈ నేరాలకు కారణాలేవైనా కట్టడి కోసం ప్రతీ జిల్లాలోను సైబర్ స్టేషన్ ఏర్పాటుకు కృషి జరుగుతోందన్నారు. మహిళలు, చిన్నారులు, అణగారిన వర్గాలపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి గట్టి చర్యలు తీసుకుంటున్నామని, సైంటిఫిక్ ఎయిడ్స్ లను వినియోగించి కేసుల దర్యాప్తుల్లో నాణ్యతను పెంచి నిందితులకు శిక్షలు పడేలా కృషి చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో గంజాయి సాగుతో సహా వివిధ నేరాలపై నిఘా, ట్రాఫిక్‌ను ప్రత్యక్షంగా పర్యవేక్షించడానికి డ్రోన్‌లను విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. అనంతరం ... శిక్షణ సమయంలో ఫైరింగ్, ఇండోర్, అవుట్ డోర్ విభాగాలలో రాణించిన, ప్రతిభ కనపరిచిన శిక్షణార్థులకు రాష్ట్ర హెూంశాఖామాత్యుల చేతుల మీదుగా పతకాలు, ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైనింగ్స్ విభాగం ఐజిపి కె.వి మోహన్ రావు ఐపీఎస్, ఏపీఎస్పీ బెటాలియన్స్ విభాగం ఐజిపి రాజకుమారి, కర్నూలు డిఐజి కోయ ప్రవీణ్, అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్, ఎస్పీలు వి.రత్న, రాధిక, మీనా, తాడిపత్రి ఏ ఎస్ పి రోహిత్ కుమార్ చౌదరి, ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు పరిటాల సునీత, దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ , ఎమ్మెస్ రాజు, పల్లె సింధూర రెడ్డి, పిటిసి కోర్స్ డైరెక్టర్ మల్లికార్జున వర్మ, పలువురు అదనపు ఎస్పీలు, డిఎస్పీలు సిఐలు, ఆర్ ఐ లు, ఎస్సైలు, ఆర్ ఎస్ ఐ లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
ఏలూరు

## ప్లీనరీ పాల్గొన్న పోలవరం శాసనసభ్యులు బాలరాజు

జీలుగుమిల్లి, ప్రజా భూమి



మార్చి 14 వ తేదీన జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభ విజయవంతం చెయ్యాలి అంటూ ఏర్పాటు చేసిన సమావేశంలో బాలరాజు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరా శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ నాయకత్వం లో వెంకట జయరాం కళాక్షేత్రం- కాకినాడ లో నిర్వహించిన జనసేన పార్టీ మొదటి ప్లీనరీ సమావేశం లో పాల్గొన్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు కార్యక్రమం లో పర్యాటక మంత్రివర్యులు, కందుల దుర్గేష్ , కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ , జనసేన పార్టీ 21 మ్మెల్యేలు, జనసేనపార్టీ రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ ఇన్చార్జిలు,నాయకులు, వీర మహిళలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సిఫార్సు మేరకు లబ్ధిదారులకు రూ.3 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

ప్రజా భూమి, జీలుగుమిల్లి



సీఎంఆర్ఎఫ్ నిధులు పోలవరం నియోజవర్గంలోని వివిధ గ్రామాల ప్రజలకు 3 లక్షల రూపాయలు నిధులు చెక్కులు జనసేన పార్టీ కార్యాలయం నుంచి అందించినట్లు పార్టీ కార్యాలయం ప్రకటనలో తెలిపారు. పోలవరం శాసనసభ్యులు చెర్రీ బాలరాజు చేతుల మీదుగా పామర్తి సూర్యవతికి 50 వేల రూపాయలు, పిల్ల నరసింహ కు 93 వేల రూపాయలు, చిత్తూరు భాస్కర్ రావుకు 45 వేల రూపాయలు, షేక్ రమీజాకు 36 వేల రూపాయలు, 62 వేల రూపాయలు చెక్కులు పంపిణీ చేశారు.జనసేన పార్టీ మండల అధ్యక్షులు పసుపులేటి రాము, ఆయా మండలాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బాలరాజు నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ శ్రీ శ్రీ జగదాంబ అమ్మవారి కిరణాలు అంగరంగ వైభవంగా నిర్వహించాలి

### పోలవరం ఎమ్మెల్యే బాలరాజు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



శ్రీశ్రీశ్రీ జగదాంబ అమ్మవారి తిరణాలను అత్యంత వైభవవేతంగా నిర్వహించాలని పోలవరం ఎమ్మెల్యే బాలరాజు అన్నారు. వివిధ ప్రత్యేకతలతో అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహింప చేయాలని కోరారు. అందుకుగాను తనవంతుగా లక్ష రూపాయలు వితరణ చేసినట్లు చెప్పారు. అదేగాక తమ సాయి శక్తుల కిరణాలను ముందుకు తీసుకు వెళ్ళటానికి కమిటీ గూడ కృషి చేయాలని కోరారు. ఇప్పటికే నూతన ఆలయ నిర్మాణం కోసం. అన్వేషించామని ప్రాథమిక అంచనాల ప్రకారం 40,బి60 లక్షల వరకు వ్యయం చేయడానికి ముందుకొస్తున్నట్లు చెప్పారు. ఏజెన్సీ ప్రాంతంలో తిరునాలు కూడా ఇట్లా చేయొచ్చునని కమిటీ నిరూపించాలని అన్నారు.

## కామవరపుకోట మండలంలో ప్రారంభమైన పెన్షన్లు పంపిణీ

ప్రజాభూమి, కామవరపుకోట



కామవరపుకోట మండలంలో ప్రతి నెల ఫస్ట్ తారీఖున అందజేసే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ శనివారం ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైంది. ప్రతి నెల 6 గంటలకు పెన్షన్ల పంపిణీ ప్రారంభించేవారు. ప్రభుత్వం ఈ నెల నుంచి ఏడు గంటలకు ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు అంతగా సమాచారం లేకపోవడంతో ఎప్పటి మాదిరిగానే ఆరు గంటలకే పెన్షన్ ఇస్తారని సిద్ధమై ఎదురుచూపులు చూశారు. మండలంలో 16 పంచాయతీలకు 8023 పెన్షన్లు ఉన్నాయి. ఆయా పంచాయితీలలో సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు యుద్ధప్రాతిపదికన పెన్షన్లను పంపిణీ చేస్తున్నారు.

## రౌతులపూడి లో ముద్రగడ పర్యటన

ప్రజా భూమి రౌతులపూడి



వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు కి రౌతులపూడి గ్రామం లో వైసీపీ కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు.వైసీపీ కార్యకర్తలు ను, అభిమానులు ను ముద్రగడ గిరిబాబు ఆత్మీయంగా కలుసుకొని నా తండ్రి ముద్రగడ పద్మనాభాన్ని ఆదరించినట్టే నన్ను కూడా ఆదరించి దీవించాలన్నారు.నియోజకవర్గం లో వైసీపీ పార్టీని బలోపేతం చేసే విదంగా ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేద్దామని పిలుపునిచ్చారు.

## 46 నకిలీ మద్యం బాటిళ్ళ స్వాధీనం: ఇరువురు అరెస్టు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ఖాళీగా ఉన్న మద్యం సీసాలో స్థానిక మద్యాన్ని నింపుతూ విదేశీ మద్యం అంటూ విక్రయాలు చేస్తున్న ఇరువురుని అరెస్ట్ చేసి వారి నుండి 46 మద్యం బాటిళ్ళను కాకినాడ త్రీ, క్రైమ్ పోలీసులు స్వాధీన పరుచుకున్నారు. శనివారం దీనికి సంబంధించిన వివరాలను త్రీటౌన్ సీఐ కెవిఎస్ సత్యనారాయణ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో విలేకరులతో సమావేశం నిర్వహించి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ సాంబమూర్తి నగర్ ప్రాంతానికి చెందిన సయ్యద్ సలీం భాషా, కాకినాడ బ్యాంక్ పేటకు చెందిన శీలం రామకృష్ణలు గత మూడు నెలల నుంచి డబ్బు సులువుగా సంపాదించాలనే ఉద్దేశంతో హైదరాబాద్ నుంచి ఖాళీ విదేశీ మద్యం బాటిల్లను సేకరించి కాకినాడలో దొరికే ఇండియన్ మేడ్ విస్కీ లిక్కర్ బాటిళ్లను కొని ఒక పరికరంతో ఖాళీ సీసాలోకి మందును నింపి విదేశీ బాటిళ్ళంటూ ఎక్కువ నగదుకు అమ్మేవారన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తాము నిఘాను ఏర్పాటు చేయగా ఈ విషయం తమ దృష్టికి రావడంతో వారిద్దరిని శుక్రవారం బ్యాంకు పేటలో అరెస్ట్ చేసామని సిఐ సత్యనారాయణ చెప్పారు. అరెస్ట్ చేసిన ముద్దాయిలను కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు సిఐ పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాకినాడ త్రీ టౌన్ లాండ్ ఆర్డర్ ఎస్పై కే విజయ్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎలుక కాలవ వద్ద బ్రిడ్జి నిర్మించాలి! ఏజెన్సీ ప్రాంతపు వాసుల కష్టాలను తీర్చాలి!

### రాజకీయ నాయకులు బిల్లుల కోసం చూడొద్దు!

ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి



ఏజెన్సీ ప్రాంతంలో ఏ రోడ్డు చూసిన ఏముంది గర్వకారణం అని ప్రతి రోడ్డు ఏజెన్సీని అడ్డుపెట్టుకొని చేసిన పని మళ్ళీ చేయడం సర్వసాధారణమైపోయింది. ఈ నేపథ్యంలోని జీలుగుమిల్లి మండలంలోని ములగలంపల్లి పంచాయతీలో ఎలుక కాలవ ఒక చిన్ని ఉదాహరణ మాత్రమే. ఈ ఎలుక కాలువ పైన అనేక పర్యాయాలు తోర్ల ఏర్పాటు చేశారు అవి ఏమాత్రం చిన్నపాటి వర్షం వచ్చిన కొట్టుకుపోబోతే ఆశ్చర్యం ఆ విధంగా కొనసాగుతూ ఉంది. ఎప్పుడు చూసినా కనీసం ఐదు లక్షల పైబడి పనులు చేస్తూనే ఉన్నారు. కొట్టుకుపోతూనే ఉంది. తూర్లు వేస్తారు, బిల్లులు చేస్తారు. రాజకీయ నాయకులకు కల్పతరువుగా ఉంది. షరా మామూలుగానే కొట్టుకుపోతాయి. ఎంక్వయిరీ అంటారు, కాలంలో కొట్టుకుపోయిన అంటారు. ఇటీవల కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ఎలుక కాలువకు సప్టానే కొట్టుకుపోయింది. ఈ ప్రాంత వాసులు గగ్గోలు పెట్టితే, స్పందించిన పోలవరం శాసనసభ్యులు తన సొంత నిధులతో కంకర తోలించారు. ప్రయాణికులకు రాకపోకలకు ఎటువంటి ఆటంకం లేకుండా చేయించగలిగారు. ఇటీవల ప్రభుత్వం ఐదు కోట్ల రూపాయలతో రౌతు గూడెం నుండి షుగర్ ఫ్యాక్టరీ వరకు రోడ్డు మంజూరు చేశారు. ఈ మధ్యలో కలవట్లకు తోరలు వేస్తున్నారు. చిన్నపాటి బ్రిడ్జిలు కూడా కడుతున్నారు. యధావిధిగా ఎలుక కాలవకు కూడా తూరలు ఏర్పాటు చేయడం వల్ల కొట్టుకుపోవడం ఖాయమని ఈ ప్రాంతపు వాసులు గగ్గోలు పెడుతున్నారు. అయ్యా ఎమ్మెల్యే మా ఎలుక కాలువ పైన బ్రిడ్జి నిర్మాణం చేపట్టండి బాబు. ఈ ఎలుక కాలువ వి ఆకారంలో ఉండటం వల్ల ఏ చిన్నపాటి వర్షం వచ్చిన తూర్లు కొట్టుకుపోతున్నాయి. ఇప్పుడు వేసే తారు రోడ్డు తో పాటు దాని పరిమాణం అంతా బ్రిడ్జి కట్టాలని ఈ ప్రాంతపు వాసులు ముక్తకంఠంతో కోరుతున్నారు. తోరలు వేసి మామ అనిపిస్తే యధావిధిగా ఈ ప్రాంతపు వాసులు కష్టాలకు మోక్షం ఉండదు.

## రాష్ట్ర సమగ్రాభి వృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి...

### టిడిపి ఎస్.సి. సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలాబాలాజీ...

ప్రజాభూమి ప్రతినిధి,ఏలూరు



రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి కృషి చేస్తుందని తెదేపా ఎస్.సి. సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, టిడిపి మూడవ డివిజన్ ఇంచార్జ్ జాలా బాలాజీ పేర్కొన్నారు. స్థానిక మూడవ డివిజన్ లో శనివారం పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాలా బాలాజీ మాట్లాడుతూ శుక్రవారం రాష్ట్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ లో సూపర్ సిక్స్ అమలుకు పూర్తిస్థాయి కేటాయింపులు చేశారని తెలిపారు.ఎస్.సి.,ఎస్.టి.,బి.సి., మైనారిటీ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కేటాయింపులు చేశారని పేర్కొన్నారు. ఎస్.సి.,ఎస్.టి., అభివృద్ధిలో కీలకంగా ఉండే ప్రాయోజిత పథకాలకు ఊపిరి పోసేలా కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించిందన్నారు.దళితుల అభివృద్ధికి ఉద్దేశించిన పిఎం అజయ్ (100 రాయితీ) ని పునరుద్ధరించి, రూ.150 కోట్లు కేటాయించిందని పేర్కొన్నారు. స్థానిక శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి)నగం అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పెన్షన్లను ఒకటో తారీకుని పంపిణీ చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో వీరాబత్తిన వనిత షేక్ రిజ్వానా సుల్తానా బేగం, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాహనదారులు నూతన వాహన చట్టంలో నిబంధనలు పాటించాలి

ప్రజాభూమి, వి.ఆర్.పురం



వాహనదారులు నూతన వాహన చట్టంలో నిబంధనలు ప్రకారం నియమాలు పాటించవలసిందిగా విఆర్ పురం ఎస్సై సంతోష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం వాహన చట్టం ఉల్లంఘన పై పెంచిన జరిమానాలు చట్టం నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు వాటి వివరాలను వెల్లడించారు. హెల్మెంట్ లేకుండా వాహనం నడిపితే 1000 రూపాయలు, బీమా సర్టిఫికెట్ లేకుండా వాహనం నడిపితే 2000 నుండి 4000 వరకు జరిమానా, లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే 5000, వాహనం డ్రైవింగ్ చేసేటప్పుడు చేతిలో ఫోన్ మాట్లాడిన మొదటి నేరం 1500, రెండో నేరం 10,000 , యూనిఫాం లేకుండా ఆటోలు నడిపితే 150 నుండి 300 వరకు జరిమానా, సీట్ బెల్ట్ లేకుండా వాహనాలు కార్లు నడిపితే వేయి రూపాయలు, తోటి ప్రయాణికులకు వెయ్యి రూపాయలు జరిమానాలు ఉంటాయని అన్నారు. అలాగే వాహనాలు రిజిస్ట్రేషన్ లేకుండా ఫిట్నెస్ సర్టిఫికెట్ లేకుండా కారు నడిపితే మరియు రిజిస్ట్రేషన్ రెన్యువల్ లేనివారికి 2000 నుండి 5000 వరకు జరిమానా, అతివేగంగా వాహనాలు నడిపిన ట్రిపుల్ రైటింగ్ చేసిన వెయ్యి రూపాయల నుండి 10000 వరకు జరిమానాలు విధించబడతాయని, ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు వాహనదారులు గమనించాలని ఆయన పేర్కొన్నారు.

## ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం ఎం ఎస్ ఎన్ క్యాంపస్

### కాకినాడ ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ ఎస్. ప్రసాంత్ శ్రీ బాధ్యతలు స్వీకారం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం ఎం ఎస్ ఎన్ క్యాంపస్‌కు కొత్త ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ ఎస్. ప్రశాంతి శ్రీ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. కమల కుమారి ఆమెకు అధికార బాధ్యతలను అప్పగించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రొఫెసర్ ప్రశాంతి శ్రీ అధ్యాపకులు, బోధనేతర సిబ్బందితో సమావేశం నిర్వహించి, విద్యార్థుల అభివృద్ధి, క్యాంపస్ పురోగతి తదితర అంశాలపై చర్చించారు. అన్ని విభాగాల మధ్య సమన్వయంతో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు తాను కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు ఈ అవకాశం కలిపించిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్.ప్రసన్న శ్రీ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. పోచయ్య, డాక్టర్ స్టీఫెన్, మనోజ్ దేవా, డాక్టర్ శ్రీరామ రాజు, డాక్టర్ మధు కుమార్, డాక్టర్ గోపీ, డాక్టర్ హరి బాబు, రాధా మాధవి, డాక్టర్ హరికా, హేమలత, విజయశ్రీ ,ఎస్టరు రాణి ఎస్టాబ్లిషమెంట్ విభాగం నుండి వి. శ్రీనివాస్, అజయ్ కుమార్, సురేంద్ర, చైతన్య తదితరులు హాజరై ప్రిన్సిపాల్‌ను అభినందించారు. బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులందరూ ప్రొఫెసర్ ప్రశాంతి శ్రీకి అభినందనలు తెలియజేశారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

### బాల్య వివాహాలపై ప్రతిజ్ఞ మరియు అవగాహనా ర్యాలీని ప్రారంభించిన కాకినాడ జిల్లా ఎస్పీ. బిందు మాధవ్

ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ






ఈనెల 8 వ తేదీన మహిళా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర హెూం మంత్రి వి. అనిత, రాష్ట్ర డిజిపి శ్రీ హరీష్ కుమార్ గుప్తా, ఏలూరు రేంజ్ ఐజిపి అశోక్ కుమార్, ఆదేశములతో మహిళా దినోత్సవం వారోత్సవాలు జరగనున్నాయి. మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ సంయుక్తంగా నిర్వహించుచున్నారు. మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పీ ఆధ్వర్యంలో మహిళలకు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి, మహిళలతో బాల్య వివాహాలపై ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం బాల్య వివాహాలపై అవగాహన ర్యాలీని కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయం నుండి కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయం నుండి కాకినాడ భానుగుడి సెంటర్ చేరి, మహిళలు మానవహారంగా ఏర్పడి, మహిళా సంరక్షణ, బాల్య వివాహాల నిషేధంపై నినాదాలు చేసి, పలువురు వక్తలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన ఏంజెవి భాస్కరరావు, అదనపు ఎస్పి ఏఆర్ శ్రీనివాసరావు, ట్రైనీ ఎఎస్పీ సుస్మిత ట్రైనీ డీఎస్పీ కుమారి సిహెచ్. జీవన, ఏపీపీఎస్,ఐసిడిఎస్ పీడీ కుమారి కె. విజయకుమారి పట్టణ రూరల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అంగన్వాడీ టీచర్లు, స్థానిక నర్సింగ్ విద్యార్థినులు మెడికవర్ హాస్పిటల్ డాక్టర్లు మరియు మహిళా సిబ్బంది, పాల్గొన్నారు

## పోలీస్ ట్రాఫిక్ సిబ్బందికి వినికిడి పరీక్షలు.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

నిత్యం రోడ్లపై విధులు నిర్వహించే ట్రాఫిక్ పోలీసులు తరచుగా శబ్దకాలుష్యానికి గురౌతు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇది గమనించిన జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించారు.పట్టణంలో ట్రాఫిక్ 1%డ%2 పోలీస్ స్టేషన్లో పనిచేయుచున్న సిబ్బందికి అధికారులకు వినికిడి సమస్య ఏర్పడుతుందని దాని గురించి వారికి రక్షణ నిమిత్తము ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వినికిడి పరీక్షలు శిబిరాన్ని నిర్వహించారు. ప్రత్యేక వైద్యులు వాగ్దేవి స్పీచ్ అండ్ హియరింగ్ క్లినిక్ ఆధ్వర్యంలో వినికిడి పరీక్షలు నిర్వహించారు.వైద్యుల సూచనలు కెసలహాలను తీసుకుని ట్రాఫిక్ సిబ్బంది వినికిడి సమస్యకు దూరంగా ఉండాలని సూచించడం జరిగినది. డాక్టర్ ఇచ్చిన సూచనలు పాటించాలని సిబ్బంది అందరికీ తెలియజేయడమైనది.



# నగరపాలక సంస్థ పరిధిలో 95.17 శాతం పింఛన్ల పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కాకినాడ నగరపాలక సంస్థలో మార్చి ఒకటో తేదీ శనివారం సాయంత్రానికి 95.17 శాతం పింఛన్ల పంపిణీ పూర్తయ్యిందని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన తెలిపారు. శనివారం ఉదయం ఎనిమిది గంటలకే 50 శాతం పంపిణీ పూర్తయ్యిందని తెలిపారు. సాయంత్రానికి 95.17 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేయడం విశేషమన్నారు. కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో మొత్తం 29,427 మంది పింఛను లబ్ధిదారులు ఉండగా వారిలో 28007 మందికిగాను రూ.120333500 సొమ్ము పంపిణీ చేశామని తెలిపారు. ఉదయం ఐదున్నర గంటల నుంచే పింఛన్లను ఆయా లబ్ధిదారులకు అందజేసినట్టు వెల్లడించారు.

# లింగంపర్తి వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





ఏలేశ్వరం మండలంలోని లింగంపర్తి గ్రామంలో వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం బుద్ధుడు హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత నేత్రవైద్య శిబిరం శనివారం ఏర్పాటు చేశారు. మాజీ జడ్పీటీసీ జ్యోతుల పెదబాబు, అడ్డూరి కోటేశ్వరరావు స్థానిక కూటమి నాయకులు శ్రీధర్, ఈశ్వరుడు, వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావులతో కలిసి ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. డాక్టర్లు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు, చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు. పలువురు మహిళలు వివేకానంద సేవా సమితి చేస్తున్న సేవలనుకొనియాడారు. ఈసందర్భముగా అద్యక్షులు మైరాల నాగేశ్వరరావు, మాట్లాడుతూ నేత్ర వైద్య శిబిరాలు మండల పరిధిలో ప్రతీ గ్రామంలో నిర్వహిస్తున్నామని, దానిలో భాగంగా గురువారం లింగంపర్తి గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సుమారు వందమంది కంటి పరీక్షలు చేయించుకోగా 25 మందికి కంటి శుక్లాలు ఆపరేషన్ నిమిత్తం రాజమండ్రి బుద్ధుడు ఆస్పత్రికి పంపించడం జరుగుతుందని తెలిపారు. అత్యవసర సమయాల్లో ఎవ్వరికీ బ్లడ్ అవసరం వచ్చినా ఏర్పాటు చేయడానికి తాము సిద్ధంగా ఉంటామని అన్నారు. తమకు సహకరించిన ప్రతి ఒక్కరికి వివేకానంద సేవా సమితి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో వివేకానంద సేవాసమితి కార్యదర్శి కడలి సత్యనారాయణ, సభ్యులు సారాశ్రీను, వెలుగుల సూరిబాబు, గొంతురెడ్డి బుజ్జి, కర్రి బాబులు, నరసారావు చిక్కాల అబ్బాయి, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్ ఎస్ వి రమణ సస్పెన్షన్ ఎత్తి వేసే వరకు సోమవారం నుండి రిలే నిరాహార దీక్షలు

## ఎనిమిదవ రోజు నిరసన దీక్షలో ఆర్టీసీ జేఏసీ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం ఆర్టీసీ డిపో కి సంబంధించిన డ్రైవర్ ఎస్ వి రమణ. ఈ601682 ను 1/2019 సర్క్యులర్ కు విరుద్ధంగా చేసిన అక్రమ సస్పెన్షన్ ను వ్యతిరేకిస్తూ, గత ఏడు రోజుల నుండి ఉదయం మొదటి డ్యూటీ నుండి ఆర్టీసీ ఉద్యోగస్తులంతా ఎర్ర బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలియజేస్తూ, మధ్యాహ్నం గేట్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, 8 వ రోజుకి చేరిన ఈ యొక్క గేట్ మీటింగ్ ఎస్.వి రమణను విధుల్లోకి తీసుకునే వరకు కొనసాగుతుందని, ఆర్టీసీ యాజమాన్యం తమ తప్పులను తెలుసుకొని ఎస్వీ రమణను విధులలోకి తీసుకోవాలని లేనిచో, మూడవ తారీకు సోమవారం నుండి రిలే నిరాహార దీక్షల ద్వారా ఉద్యమం ఉధృతం అవుతుందని, రాష్ట్రవ్యాప్తంగా ఈ నిరసన మరింత ఉధృతం అవుతుందని అన్నారు. తమ నిరసన యొక్క డిమాండ్ డ్రైవర్ ఎస్ వి రమణ ను విధుల్లోకి తీసుకోవడమేనని, తమ డిమాండ్ ను నెరవేర్చకపోతే ఉద్యమం నిరసన నుండి నిరాహార దీక్ష గా మారుతుంది అని ఈ సందర్భంగా నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయుఏ కార్యదర్శి కే త్రిమూర్తులు, ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి యు బి కుమార్, యునైటెడ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి నేకూరి ప్రకాశరావు మరియు అధిక సంఖ్యలో ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# పేదల బడ్జెట్ కాదు పెద్దల బడ్జెట్ రాష్ట్ర బడ్జెట్ అంకెల గారడీ

## పథకాల అమలులో కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

ప్రజా భూమి జగ్గంపేట



ఆంధ్ర రాష్ట్ర రెండవ వార్షిక బడ్జెట్ పేదల బడ్జెట్ కాదని పెద్దల బడ్జెట్ అని, ఇది ఒక అంకెల గారడీ బడ్జెట్ అని వాస్తవ దూరమని కాకినాడ జిల్లా బూత్ కమిటీల అధ్యక్షులు ఒమ్మి రఘురామ్ అన్నారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ 3.22 లక్షల కోట్ల బడ్జెట్లో 1.03 లక్షల కోట్లు అప్పుగా చూపడం రాష్ట్ర బడ్జెట్లో డొల్లతనం కనబడుతుంది అన్నారు. ఈ బడ్జెట్లో ప్రకటించిన సంక్షేమం అంతా కలిపి 1.03 లక్షలు కోట్లు ఉందా అని ప్రశ్నించారు. రాష్ట్ర రెవెన్యూ 2.17 లక్షలు అని ప్రకటించి ఆ సృష్టించిన సంపద ఎవరికి ఖర్చు చేస్తున్నట్టు అని రఘురామ్ ప్రశ్నించారు. వై సి పీ ప్రభుత్వంలో రాష్ట్రం అప్పులు పాలైపోయింది అని గగ్గోలు పెట్టి చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఒకే సంవత్సరం లక్షల కోట్లు అప్పు చేయడం విజనరీ అనే ప్రకటించుకొనే మోసకారి చంద్రబాబుకే దక్కిందన్నారు. పథకాల అమలులో కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని సూపర్ సిక్స్ పథకాలలో ఒకటో రెండో పథకాలకు అరకొర నిధులు కేటాయించి గొప్పలు చెప్పుకుంటున్నారు. ఇప్పుడు ప్రకటించిన తల్లికి వదనం, రైతు భరోసా జగన్ ప్రభుత్వం నిరాటంకంగా అమలు పరిచినవే అని కూటమి నాయకులు గత సంవత్సరం ఎగ్గొట్టారని, ఇప్పుడు రెండు సంవత్సరాల డబ్బులు పేదలకు వేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతి లేదని, మహిళలకు నెలకు 1500 మాట లేదని ఉచిత బస్సు ఊసేలేదని, దీపం పథకం అర్హులందరికీ లేదని ఇలా చెప్పుకుంటూ పోతే రాష్ట్ర ప్రజలు దగా పడ్డారన్నారు. ప్రశ్నించడానికి వచ్చిన పవన్ కళ్యాణ్ కూటమిలో భాగస్వామ్యం అయిపోయి తాను చెప్పిన హామీలు కూడా ఆయన ప్రశ్నించే స్థితిలోలేరని అన్నారు. రాష్ట్ర ప్రజలు అంతా గమనిస్తున్నారని టైం వచ్చినప్పుడు తప్పక బుద్ధి చెపుతారన్నారు. వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన ఎప్పుడు పోరాడుతూనే ఉంటుందన్నారు.

# భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులుగా పాలచర్ల నాగేంద్ర చౌదరి

ప్రజా భూమి జగ్గంపేట




కాకినాడ జిల్లా భారతీయ ధర్మ పరిషత్ అధ్యక్షులుగా సనాతన ధర్మం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ గో రక్షణ, హిందూ ధర్మ రక్షణ కోసం పాటుపడుతున్న పాలచర్ల నాగేంద్ర చౌదరి ని భారతీయ ధర్మ పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు పూజ్య శ్రీశ్రీశ్రీ డాక్టర్ శ్రీకృష్ణ శరణానందభారతి వారు, జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు పోడుకు ప్రసాద్ ఆచార్యులు అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో జరిగిన భారీ హైందవ శంఖారావం సభలో పాలచర్ల నాగేంద్ర చౌదరిని భారతీయ ధర్మ పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులుగా ప్రకటించి నియామక పత్రం అందించారు. అనంతరం తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు, భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమాన్ గారపాటి సీతారామాంజనేయ చౌదరి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమితులైన నాగేంద్ర చౌదరి దంపతులను ఘనంగా సత్కరించి అభినందించారు. జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ నాగేంద్ర చౌదరిని ఫోన్లో అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన నాకు మరింత బాధ్యతనిస్తూ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడిగా ప్రమోట్ చేసిన వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ మరింత బాధ్యతతో హిందూ ధర్మ పరిరక్షణ కోసం పని చేస్తానని అన్నారు.

# ఆ కట్టడాలే వేరు పునాదులైనా కాపాడండి

ప్రజాభూమి అమలాపురం




బ్రిటీష్ పాలనలో కట్టడాలు వారి పాలన పునాదులను గుర్తుచేసేందుకు ఇప్పటికి చెక్కు చెదరకుండా ఈ తరం వారికి చరిత్రగా మిగిలి వున్నాయంటే అతిశయోక్తి కాదు. అటువంటి భవనాలు ఆ కట్టడాలు మనం నిర్మించక పోగా వాటిని పునరుద్దరించలేని సంరక్షించలేని పరిస్థితుల లో మన నాయకులు అసమర్ధ పాలకులు గా వున్నందుకు సిగ్గుపడాలి. ఏదో ఉద్ధరించేసాం అని చెప్పుకునేవారే తప్ప ప్రభుత్వకార్యాలయాలను కాపాడే నాయకులు కరువయ్యారు. ప్రజా స్వామ్య వ్యవస్థ లొ ప్రజల అవసరాల కన్నా వ్యక్తిగత స్వలాభవం పైనే దృష్టి పెడుతున్నారు. ప్రతినిధులుగా ఎన్నుకోబడ్డ వారు వారి బంధువులు వారి అవసరాలకు తాయిలాలు సమకూర్చే వారికి ఉపయోగ పడతు ధనార్జనే ధ్యేయంగా సంపాదనే లక్ష్యంగా పాలకులుగా సాగిపోతున్నారు. మన వాళు కట్టిన కట్టడాలు తెల్లవారే సరిక్కి కూలిపోతాయి. అందకు వంతెనలు ప్రాజెక్టులు ఫ్లై ఓవర్లు పాటశాలభవనాలు అపార్ట్మెంట్ లు ఒక్కటేమిటి కూలి పోతున్నా యెన్నో మనకళ్లముందే దర్శనమిస్తున్నాయి. ఏ ప్రభుత్వకార్యాలయానికెళ్లినా మీద పడిపోతా యనే భయం కలుగుతుంది. అంబెద్కర్ కోనసీమ జిల్లాలో కొన్ని మండలాల లో పోలీసు స్టేషన్ భవనాలు పి హెచ్ సి భవనాలు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతిగృహాలు గ్రంధాలయాలు కమ్యూనిటి భవనాలు ఇంకా ఇలా చెప్పుకుంటూ పోతే చాలా వున్నాయి. అమలాపురంలో బ్రిటీష్ వారి కాలంలో నిర్మించిన సబ్ రిజస్ట్రేషన్ కార్యాలయం 1905 లో నిర్మించారు పునాదులు చెక్కు చెదరక పోయినా పై భాగం పెంకులు ఊడి క్రింద పడుతున్నాయి . నిత్యం కార్యాలయానికి వచ్చేవారు పని పూర్తయ్యే వరకు చెట్ల కిందే కూర్చొవలసి వస్తుంది. బెంచీలు గాని కుర్చీలు గాని అక్కడలేవు. నిలబడే వుండాలి. వృద్దులు దివ్యాంగులు వస్తే కనీసం వారిని లోపలికి తీసుకు వేళ్లేందుకైనా ట్రై సైకిళు లేవు. లోపలికెళితే పైనుంచి పెంకులు పడ తాయనే భయం. వివాహం చేసుకునేందుకు వచ్చే జంటకు కూర్చునేందుకు కూడా కుర్చీ లేదు. ఎన్ని ఏళ్ల గడిచినా చెక్కుచెదరని ఈ భవనాన్ని పునరిద్దరించకపోగా కనీసం మరమ్మతులు చేయకపోగా ఇందులోనే కార్యకలాపాలు నిర్వహించడం శోచనీయమని పురజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం శిధిలావస్థలో ఉన్న భవనాలను పునరుద్దరించి ప్రజల అవసరాలు తీర్చే విధంగా చర్యలు తీసుకో వాలని స్థానికులు కోరుతున్నారు.

# తాడిపత్రిలో ప్రసిద్ధిగాంచిన శ్రీ అపర్ణ దేవి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు





ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం తాడిపర్తి గ్రామంలో శనివారం ఉదయం గ్రామంలో ఉత్సవ మూర్తులను ఊరిగించారు.. తర్వాత ఆలయంలో ఉత్సవమూర్తులకు కంకణ ధారణ చేసి.. పుణ్యహవాచనం మండపారాధనలు పంచగ్రవ్యాపాసన చేసి .. ఆవుపాలతో అభిషేకంచేసి పూజ కార్యక్రమం లను చేసారుశ్రీ అపర్ణదేవి అమ్మవారు వెలిసి 25సంవత్సరాలుపూర్తి అయిన సందర్భంగా శ్రీ అపర్ణా సమేత నాగేశ్వర స్వామి వార్ల ఉత్సవమూర్తులను తయారుచేయించారు సుమారు 50కే జి ల పంచలోహాలతో చేయించి .. ఈ విగ్రహాలను ఆలయ ప్రధాన అర్చకులు ఆకొండి ప్రభాకరశాస్త్రీసూర్య లక్ష్మి దంపతులు వారి కుమార్తె డాక్టర్ నిమిషపూర్ణ నాగ అపర్ణలు తయారుచేయించి ఆలయానికి సమర్పించారు. రేపు ఆదివారం ఉదయం ధాన్యం తో.. సాయంత్రం పుష్పాల్లతో పూజ జరుగుతుంది.. 3రోజులపాటు పూజ కార్యక్రమంలు హెూమంలు చేసి.. ఆలయానికి సమర్పిస్తారు. ఈపూజ కార్యక్రమంను ఆలయ వేదపండితులు దైవజ్ఞరత్న ఆకొండి వెంకటేశ్వర శర్మ బృందం చేయగా ఆలయ కమిటీ చైర్మన్ కుంపట్ల సత్యనా రాయణ.. ఇతర కమిటీ సభ్యులు చెరుకు శ్రీనఆకుల వెంకన్న అపర్ణామాలధారులు, భక్తులు పాల్గొన్నారు..

# వివేక వినంద విద్యాసంస్థ అధినేత మృతి

ప్రజాభూమి తుని



కాకినాడ జిల్లా తుని పట్టణంలో వివేక వినంద విద్యాసంస్థల అధినేత గరగా సుబ్బారావు (40) అనారోగ్యంతో మృతి చెందారు. తుని మండలం ఎస్ అన్నవరం గ్రామానికి చెందిన ఆయన లివర్ సంబంధించిన వ్యాధితో బాధపడుతూ ఈరోజు ఉదయం మృతి చెందారు. ఉపాధ్యాయుడిగా విద్యారంగంలో అడుగుపెట్టి అంచెలంచలుగా ఎదుగుతూ విద్యాసంస్థల ప్రారంభించారు. చిన్న వయసులోనే మృతి చెందడం పట్ల పలు పట్టణ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు

# హెూరెత్తిన వాలీ బాల్ పోటీలు

ప్రజాభూమి అమలాపురం



అంబేద్కర్ కోనసీమ జిల్లా గొల్లవిల్లిలో అరిగెల శ్రీ రంగయ్యవాలీ బాల్ అసోషియేషన్ ఆధ్వర్యంలో నాలగు రోజులుగా జరుగుతున్న జాతీయ వాలీబాల్ టోర్నమెంట్స్ చివర రోజు శనివారము హెూరా హెూరిగా జరిగాయి. ప్రేక్షకుల ను తారెత్తించాయి. క్రీడాకారులు బంతిని క్రింద పడకిండా గాలిలోనే పైకి కొట్టడం క్రీడాకారుల ప్రతిభకు ప్రేక్షకుల కరధ్వనులు ఉత్తేజాన్నిచ్చాయి. బొంబాయి జిఎస్టి వెర్సస్ సూపర్ స్టార్ జట్ల మద్య పోటీ ఆశక్తి కరంగా జరిగింది. చివర మేచ్ లు అర్ధ రాత్రి వరకు సాగాయి. అదే విధంగా మహిళా జట్టు తెలంగాణా వెర్సస్ ఎ పి మద్య పోటీ ఆశక్తిగా ఉత్కంట భరితంగా కొన గింది. చివర రోజు తిలకించేందుకు అమలాపురం ఎంపి గంటి హారీష్ మాధురి టోర్నమెంట్స్ గౌరవ అధ్యక్షులు అమలాపురంఎంఎల్ ఏ అయితాబత్తుల ఆనందరావు ముమ్మిడివరం ఎం ఎల్ ఏ దాట్ల సుబ్బరాజు (బుచ్చి బాబు) జ్యోతుల నవీన్ పేరాబత్తుల రాజ శేఖర్ నామన రాంబాబు పాల్గొన్నారు. వీరందరికి అసోషియేషన్ అధ్యక్షులు దేశంశెట్టి లక్ష్మి నారాయణ అరిగెల నానాజీ గుత్తాల సుబాష్ చంద్రబోస్ మద్దింశెట్టి సురేశ్ స్వాగతం పలికారు. సిఐ డి ప్రశాంతకుమార్ ఎస్ ఐ చవల రాజేష్ బారి బందోబస్తు తో భద్రతా ఏర్పట్లు చేపట్టారు.

# జనసేన పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవం మార్చి 14 ఘనంగా జరుపుకుందాం

## కాకినాడ సిటీ ఎమ్మెల్యే పంతం నానాజీ

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



మార్చ్ 14 వ తేదీన జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభ కోసం ఏర్పాటు చేసిన వివిధ కమిటీల సభ్యులు, మరియు శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, ఇతర ముఖ్య నాయకులతో కాకినాడ కళక్షేత్రం బి. హబ్ హాల్ లో కాకినాడ రూరల్ శాసన సభ్యులు పంతం నానాజీ అధ్యక్షతన జరిపే సమావేసానికి ముఖ్య అతిధులుగా జనసేన పార్టీ పి సి పి చైర్మన్, రాష్ట్ర సివిల్ సప్లై శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ , మరియు రాష్ట్ర సినిమా, మరియు టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు.. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు, ఇతర నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన తోటరాం

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేటబినియోజకవర్గం గండేపల్లి మండలం లో ఉప్పలపాడు కే గోపాలపురం గ్రామాలలో ఇటీవలే మరణించిన పలువురు కుటుంబాలను పరామర్శించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తోట శ్రీ రాంజీ ఈ కార్యక్రమం లో తోట బాబ్జి మద్దిపట్ల రామకృష్ణ చౌదరి రామకుర్తి మూర్తి పార్థసారధి నాయకులు, కార్యకర్తలు పోల్గొన్నారు.

# ప్రారంభమైన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు

ప్రజాభూమి, వి.ఆర్.పురం



స్థానిక విఆర్ పురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. మొదటిరోజు తెలుగు పరీక్ష ను ప్రారంభించారు, మొత్తం విద్యార్థుల సంఖ్య 93 పరీక్ష రాయాల్సి ఉండగా, 81 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు, 12 మంది గైరు హాజరైయ్యారు. జరుగుతున్న ఇంటర్ పరీక్షలకు స్థానిక ఎస్ఐ సంతోష్ కుమార్ తమ పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

## గురుకుల పాఠశాలలో శుద్ధ జలప్లాంట్ ప్రారంభం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం రూరల్ మండల పరిధిలోని మలుగూరు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో శనివారం శుద్ధ జలప్లాంట్ ను ప్రారంభించారు. సాహితీ గగన్ మహల్ ట్రస్టు వ్యవస్థాపకులు, అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది జే.ప్రతాప రెడ్డి ఆధ్వర్యంలో ముత్తూట్ ఫైనాన్స్ (కొచ్చిన్) ఎండి జార్జి అలెగ్జాండర్ ఆర్థిక సహాయం తో ఈ ప్లాంట్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 1000 లీటర్ల సామర్థ్యం గల ఈ జల ప్లాంట్ ఏర్పాటు చేయడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్బీఐ రీజినల్ డైరెక్టర్ ఎంఎన్ స్వామి, ముత్తూట్ ఫైనాన్స్ మేనేజర్ రమేష్, ప్రిన్సిపాల్ జి. సుజాత, వైస్ ప్రిన్సిపాల్ రమణ బాబు, సూపరింటెండెంట్ రమణ, తదితర బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆసుపత్రికి వెళ్లి బాధితురాలికి పెన్షన్ పంపిణీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్




సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీలో భాగంగా శనివారం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఈ విషయం తెలుసుకున్న సచివాలయ పెన్షన్ల పంపిణీ సిబ్బంది అక్కడికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తుండగా స్థానిక నేతాజీ నగర్ లో నివాసం ఉంటున్న లబ్ధిదారు షేక్ ఖరూన్ బీ కి పెన్షన్ అందజేసేందుకు సచివాలయ కార్యదర్శి జయప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది ఆమె ఇంటికి వెళ్లారు. అయితే ఆమె అనారోగ్యంతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు స్థానికులు తెలియజేయడంతో వెంటనే సచివాలయ ఉద్యోగులు ప్రభుత్వాసుపత్రి చేరుకొని ఆమెకు పెన్షన్ పంపిణీ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని పెన్షన్ పంపిణీకి సిబ్బంది అక్కడికి రావడం పట్ల కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ అమరవీరులకు ఘన నివాళులు.

ప్రజా భూమి ,లేపాక్షి:



ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో సుదీర్ఘకాలం పనిచేస్తూ ఆసువులు బాసిన ఎమ్మార్పీఎస్ నాయకులకు మండల కేంద్రమైన లేపాక్షిలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత ఎస్సీ వర్గీకరణ అమలు కాబోతున్న తరుణంలో అమరవీరులయ్యారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో లేపాక్షి సర్పంచ్ ఆదినారాయణ, నాయకులు నారాయణ ,నరసింహులు, టైలర్ మూర్తి, మారేష్, నవీన్, చంద్ర ,వెంకటేష్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## 3న రైతు సదస్సు -రైతులు తరలిరావాలని పిలుపు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఏఐకేకేఎంఎస్ (అఖిల భారత రైతు, వ్యవసాయ కూలీ సంఘం) ఆధ్వర్యంలో ఈ నెల 3వ తేదీ రైతు సదస్సు నిర్వహిస్తున్నట్టు ఆ సంఘం జిల్లా కార్యదర్శి వి.రంగనాయకులు తెలిపారు. పట్టణంలోని కంచి కామాక్షి కళ్యాణ మంటపంలో ఉదయం 10 గంటలకు రైతుల సమస్యలపై జరిగే రైతుల సదస్సుకు రైతులు, వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రధానంగా హంద్రీనీవా ప్రాజెక్ట్ కు 40 టీఎంసీల నికరజలాలు కేటాయించి అన్ని చెరువులకు నీరు అందించాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, గృహాలు, బోర్లకు స్మార్ట్ మీటర్ల బిగింపును ఆపాలని, రైతులు వేసే పాలకు లీటర్ పై 5/-రూపాయల ప్రోత్సాహం చెల్లించాలని తదితర అంశాలపై చర్చించి తీర్మానాలు చేయడం జరుగుతుందన్నారు. రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## ఎమ్మార్పీఎస్ అమరవీరులకు ఘన నివాళులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన ఎమ్మార్పీఎస్ నేతలకు శనివారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ లో ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎంఆర్పీఎస్ నాయకులు మాట్లాడుతూ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎస్సీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణ కోసం 30 సంవత్సరాల పాటు ఎన్నో ఉద్యమాలు చేయడం జరిగిందన్నారు. మాదిగ దండోరా ఉద్యమ చరిత్రలో అనేక పోరాటాలు , ఉద్యమాలు చేయడమే కాకుండా జాతి స్వప్రయోజనాలైన ఎస్సీ వర్గీకరణ కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసి ఎమ్మార్పీ ఎస్ నాయకులు అమరులైనారని పేర్కొన్నారు. దండోరా ఉద్యమంలో క్రీయాశీలక పాత్ర పోషించిన వారి పోరాట పటిమను, ఉద్యమ స్ఫూర్తిని, వారి ప్రాణ త్యాగాలను స్మరించుకొని, నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షులు సతీష్ కుమార్, జిల్లా గౌరవ అధ్యక్షులు ఆంజినేయులు, పార్లమెంట్ అధ్యక్షులు ఆనంద్, తాలూకా ఉపాధ్యక్షులు శ్రీరాములు, రామ్మూర్తి, పట్టణ అధ్యక్షులు నరసింహలు, రూరల్ ఇంచార్జ్ నాగార్జున, ఎంఈ ఎఫ్ నాయకులు బండారు శంకర్, టైలర్ గంగాధర్, విక్కి, కొట్నూర్ రాజు, రామ్ చిరంజీవి, ప్రేమ్, నారాయణ పాల్గొన్నారు.

## డీజీపీని కలిసిన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

### -మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజుతో కలిసి డీజీపీతో దగ్గుపాటి భేటీ

ప్రజాభూమి, అనంతపురము



రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తాతో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ భేటీ అయ్యారు. ఎస్ సి టి ఎస్ఐల పాసింగ్ పరేడ్ ఔట్ కార్యక్రమం సందర్భంగా శనివారం డీజీపీ అనంతపురం వచ్చారు. ఈ నేపథ్యంలో పీటీసీలో డీజీపీని మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజుతో కలిసి ఆయన కలిశారు. నియోజకవర్గంలో శాంతి భద్రతల సమస్యలతో పాటు పోలీసులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించారు. పోలీసుల సమస్యలతో పాటు సిబ్బందిని పెంచే అంశంపై ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి తీసుకెళ్లిన అంశాలపై డీజీపీ సనుకూలంగా స్పందించారు. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో తమ వైపు నుంచి పూర్తి సహకారం ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు-మొదటి రోజు 479 మంది విద్యార్థులు గైర్హాజరు

### -పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



శ్రీ సత్య సాయి జిల్లాలో ఈరోజు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. ప్రథమ సంవత్సర విద్యార్థులకు జరిగిన పరీక్షలో జనరల్ విద్యార్థులలో 11,843 మంది విద్యార్థులకు గాను 11,460 మంది విద్యార్థులు హాజరయ్యారు. 383 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విద్యార్థులలో 1580 మంది విద్యార్థులకు గాను 1484 మంది విద్యార్థులు హాజరయ్యారు. 96 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రఘునాథరెడ్డి తెలియజేశారు. శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా 42 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా హిందూపురంలో 11 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.పరీక్ష కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించిన అధికారులు విద్యార్థులను 8.30 గంటల వరకు కేంద్రాల్లో అనుమతిం చారు. ఈ పరీక్షలను జిల్లా పరీక్షల స్పెషల్ ఆఫీసర్ చెన్నకేశవ ప్రసాద్, జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు సురేష్ బాబు, రామరాజు, శ్రీనివాసరెడ్డి, జిల్లా ఇన్చార్జ్ వెంకటేశ్వర ప్రసాద్ పర్యవేక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ తదితర వస్తువులను అనుమతించలేదు. దీనికి తోడు పరీక్షలు జరిగే సమయంలో పరిసర ప్రాంతాల్లో ఉన్న జిరాక్స్ కేంద్రాలను, ప్రింటింగ్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్లను అధికారులు మూసే విధంగా చర్యలు తీసుకున్నారు.

## శయనోత్సవంతో ముగిసిన లేపాక్షి బ్రహ్మోత్సవాలు: కన్నుల పండుగ గా సాగిన వసంతోత్సవం.

**బ్రహ్మోత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు.**

**వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్.**

ప్రజా భూమి, లేపాక్షి:



శిల్పకళారామంగా పేరొందిన లేపాక్షి వీరభద్రాలయంలో జరిగిన శివరాత్రి బ్రహ్మోత్సవాలు శనివారం జరిగిన శయనోత్సవంతో ముగిసాయి. వీరభద్రాలయ ధర్మకర్తల మండలి కమిటీ చైర్మన్ కరణం రమానందన్ ఆధ్వర్యంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి. శనివారం ఉదయం దుర్గాదేవి ,వీరభద్ర స్వామి, పాపనాశశ్వర స్వాములకు ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, శ్రీనివాస్ కుమారులు అభిషేకార్చనలు నిర్వహించారు. అనంతరం దుర్గాదేవికి కుంకుమార్చన పూజా కార్యక్రమం చేపట్టారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం వసంతోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆగమికులు సునీల్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు చైర్మన్ రమానందన్ కు శాస్త్రోక్తంగా స్నానాలను పూర్తి చేశారు. అనంతరం దుర్గాదేవి, శివ,పార్వతులకు చక్రస్నానం చేయించారు. వేద మంత్రాల నడుమ స్వామివార్లకు వసంతోత్సవ కార్యక్రమాన్ని భక్తజన సందోహం మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం ధ్వజారోహణ కార్యక్రమం జరిగింది. సునీల్ శర్మ వేదమంత్రోచ్చారణల మధ్యన చైర్మన్ రమానందన్ ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి దుర్గాదేవి, శివపార్వతుల శయనోత్సవ కార్యక్రమం భక్తజన సందోహం మధ్యన జరిగింది. శయనోత్సవ పూజా కార్యక్రమంతో లేపాక్షి శివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసాయి.

**బ్రహ్మోత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు. చైర్మన్ రమానందన్.**

శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 25 నుండి మార్చి 1వ తేదీ వరకు ఎలాంటి ఆటంకం లేకుండా అంగరంగ వైభవంగా జరిగాయని వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్, ఆలయ కార్య నిర్వహణ అధికారి నరసింహమూర్తి పేర్కొన్నారు. గ్రామ పెద్దలు, మిత్రులు, దేవాదాయ శాఖ అధికారులు, పురావస్తు శాఖ అధికారులు, ఆలయ సిబ్బంది సహకారంతో శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిసాయన్నారు. ఉత్సవాల విజయవంతానికి తనతో పాటు కృషిచేసిన ప్రతి ఒక్కరికి చైర్మన్ రమానందన్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

### -పరీక్షలకు అనుగుణంగా బస్సులను నడపాలి: భారత విద్యార్థి సమాఖ్య

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించాలని భారత విద్యార్థి సమాఖ్య (ఎస్.ఎఫ్.ఐ.) నాయకులు కోరారు. శనివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ ముఖ్యనాయకులు సమావేశం జరిగింది. ఈ ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు బాబావలి మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో పరీక్షా కేంద్రంలోని విద్యార్థులకు కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు తాగడానికి నీరు, గదులలో వెలుతురు ఉండే విధంగా లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా ఇతర సౌకర్యాలు కూడా విద్యార్థులకు కల్పించాలని కోరారు. విద్యార్థుల పరీక్ష సమయానికి అనుగుణంగా ఆర్టీసీ బడి బస్సులను ఏర్పాటు చేయాలని కోరారు. ఓపెన్ ఇంటర్ పరీక్షలు కూడా హిందూపురం పట్టణంలో జరుగుతున్నాయని, ఓపెన్ విద్యార్థుల దగ్గర నుంచి వేల రూపాయలు డబ్బులు వసూలు చేయడమే కాకుండా పరీక్ష కేంద్రాల్లో మాస్ కాపీయింగ్ పేరుతో అదనంగా డబ్బు వసూలు చేసే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల దగ్గర నుండి డబ్బు వసూలు చేసిన కోఆర్డినేటర్ల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించే విధంగా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శులు భగత్, నందీష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సాయిరాం, రాజు, ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు రాజేష్, సుహేల్, విఘ్నేష్, చక్రి పాల్గొన్నారు.

## తీవ్ర కరువు మండలంలో ఉపాధి పనులు కల్పించండి

### అధికారుల నిర్లక్ష్యంతో రైతులకు అందని హార్టికల్చర్, గోకులాలు - ఎంపీపీ

ప్రజాభూమి, ముదిగుబ్బ




శ్రీ సత్యసాయి జిల్లాలో తీవ్రకరువు మండలంగా ఎంపికైన ముదిగుబ్బ మండలంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి నేటివరకు ఉపాధి పనులు కల్పించలేదని వెంటనే ఉపాధి వేతనదారులకు పనులు కల్పించాలని శనివారం జరిగిన మండల పరిషత్ సాధారణ సమావేశంలో సభ్యులు డిమాండ్ చేశారు. సమావేశం ఎంపీపీ గొడ్డుమర్రి ఆదినారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరానికి 5 లక్షల పనిదినాలు కల్పించేలా ప్రభుత్వం నిర్దేశించగా కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలల వ్యవధిలో కేవలం 28 వేల పదిదినాలు మాత్రమే కల్పించారని అన్నారు. అదేవిధంగా 384 మంది ఎన్ఆర్ఈజీఎస్ కింద హార్టికల్చర్ ద్వారా పండ్ల మొక్కలు పెంచుకునేందుకు దరఖాస్తు చేసుకోగా వాటికి పంచాయతీ, మండల పరిషత్ సభ్యులు తీర్మానం చేశారు. అయితే అధికారుల నిర్లక్ష్యంతో దరఖాస్తు చేసుకున్న రైతులకు అనుమతి లభించలేదు. దీంతో పండ్ల మొక్కలు నాటలేకపోవడంతో సుమారు మండల రైతన్నలకు కూలీలకు రూ. 7 కోట్లకు పైగా అందకుండా పోయిందని ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా గోకులాలు సగానికి పూర్తి చేసుకోగా మిగిలినవి నిర్మాణంలో ఉన్నాయని ముదిగుబ్బ మండలంలో మాత్రం వందమందికి పైగా దరఖాస్తు చేసుకున్న వాటి ఊసే లేదని సభ్యులు పేర్కొన్నారు. అనంతరం రెవెన్యూ, వ్యవసాయ శాఖల పనితీరు, పురోభివృద్ధి గూర్చి ఆయా శాఖల అధికారులు వివరించారు. ముదిగుబ్బ కస్తూరిబాయ్ కాలనీ వద్ద ప్రభుత్వ స్టేడియం స్థలం ఆక్రమణకు గురైన విషయం తహసీల్దార్ నారా యణస్వామి మాట్లాడుతూ దీనిపై ధర్మవరం ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లామని, నెలలోపు ఇతర మండలాల నుంచి రెవెన్యూ ప్రత్యేక టీం ఏర్పాటు చేసి కాలనీ అంతటి పై ప్రభుత్వ రికార్డులతో పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మండలంలోని బూధనపల్లి, మొలకవేముల, జరుగుతాండ లలో గత కొన్ని మాసాలుగా తీవ్ర నీటి ఎద్దడి నెలకొందని సభ్యులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. వేసవిదృష్ట ఎక్కడ నీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎంపీపీ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో దివాకర్, పశు వైద్యాధికారి డా.కామేశ్వరరావు, వ్యవసాయ అధికారి లక్ష్మీనరసింహులు, మండల ఉపాధ్యక్షులు, కో ఆప్షన్ వెంకటరెడ్డి బాలమునిలో ఉన్నారు.

## కనిపించిన నెలవంక...-నేటి నుంచి రంజాన్ మాసం - కఠిన ఉపవాస దీక్షలు

### -ముస్తాబైన మసీదులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్





ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసం ప్రారంభమైంది. శనివారం నెలవంక కనిపించగా, ఆదివారం నుంచి కఠిన ఉపవాసాలు ప్రారంభంకానున్నాయి. ఈ మాసంలోనే దివ్య ఖురాన్ అవతరించిందని ముస్లింల విశ్వాసం. ఖురాన్‌లోని 30 అధ్యయాలు ఈ మాసంలోనే పూర్తి చేస్తారు. దీనినే తరావి నమాజ్ అంటారు. రంజాన్ నెల ప్రారంభం కావడంతో హిందూపురం పట్టణంతోపాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మసీదులు విద్యుత్ దీపాల అలంకరణలతో ముస్తాబు అయినాయి.

**ఉపవాసం ఒక సామాజిక అంశం** :ముస్లింలు 30 రోజులు ఉపవాస దీక్షలు పాటిస్తారు. దైనిక పనులు చేస్తూ కఠోర దీక్ష(ఉపవాసం-రోజా)చేస్తూ అల్లాహ్‌ను స్మరిస్తారు. పేదలు పడే ఆకలి బాధ ఎలా ఉంటుందో ఉపవాసాల మూలంగా అనుభవంలో కి వస్తుంది. రోజా అంటే కేవలం నీరు, ఆహారం తీసుకోవడమే కాదు. అన్ని రకాల చెడు కార్యాలు, అన్యాయం, అధర్మం, కామ కోరికలు మనసులోకి రానివ్వకుండా పాప క్రియల నుంచి దూరంగా ఉంటూ అల్లాహ్ స్మరణ చేస్తూ తనకు తాను అంతర్గతంగా ఆత్మ ప్రక్షాళన చేసుకోవడం.

**రంజాన్ దీక్ష ప్రాముఖ్యత-విశేషాలు** : రంజాన్ ఉపవాస దీక్షలో సహర్, ఇఫ్తార్ ముఖ్యమైనవి. రంజాన్ నెలలో 30 రోజులు ఉపవాస దీక్షలు పాటించాలి. సూర్యోదయం కంటే ముందే నిర్దేశిత సమయంలో అన్న పానీయాలు తీసుకోవాలి. దీనినే సహర్ అంటారు. ప్రతి రోజూ కొన్ని నిమిషాల తేడాతో సూర్యాస్తమయంలో ఉపవాసదీక్ష విరమించడమే ఇఫ్తార్. దీక్షా సమయంలో ఎలాంటి ఆహార పానీయాలు తీసుకోరాదు. మందులు, ఇంజక్షన్లు, చివరికి నోటిలో ఊరే లాలాజలం కూడా మింగరాదు. ఇఫ్తార్‌ను ఖర్జూరా, ఇతరత్రా ఫలాలతో విరమిస్తారు.

ఉపవాసాలు ఇలా....రంజాన్ మాసాన్ని మూడు భాగాలుగా వర్గీకరిస్తారు. మొదటి 10 రోజులు దైవ కారుణ్యానికి ప్రతీక. తర్వాత పది రోజులు క్షమాభిక్షకు ప్రతీక. చివరి పది రోజులు నరకం నుంచి విముక్తికి ఉపకరిస్తాయని మహ్మద్ ప్రవక్త అభివర్ణించారు.

## గుర్తుతెలియని వృద్ధుడు మృతి

ప్రజా భూమి ముద్దనూరు

స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో శనివారం గుర్తుతెలియని వృద్ధుడు మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న వీఆర్ఏ రాజా సంఘటన స్థలానికి వెళ్లి సంబంధిత విఆర్వోకు, సచివాలయ పోలీస్ కు సమాచారం తెలిపారు. వెంటనే సచివాలయం కానిస్టేబుల్ సమంత పోలీస్ స్టేషన్ కు సమాచారం తెలిపారు. మృతిని వివరాల కోసం ప్రస్తుతం ఆరా తీస్తున్నారు.



ప్రజాభూమి


## తడి పొడి చెత్త, వేరు చేయు విధానంపై అవగాహన సదస్సు

### జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి



ప్రజా భూమి ముద్దనూరు

తడి చెత్త పొడి చెత్త వేరు చేయు విధానంపై వీధి ప్రజలకు అవగాహన కార్యక్రమం జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి శనివారం చేపట్టారు. స్థానిక మేజర్ పంచాయతీలో తన సిబ్బందితో పర్యటిస్తూ ప్రతి ఒక్కరూ తడి పొడి చెత్తను మీరు ఇంటి దగ్గరే వేరు చేయాలన్నారు. వేరు చేసి నిర్వహించడమైనది. అంతకుముందుగా కొందరికి పెన్షన్ అందజేశారు,అలాగే గ్రామపంచాయతీ రికార్డుల తనఖీ,100 శాతం ఇంటి పన్ను వసూళ్లపై తగు ఆదేశాలు జారీ చేశారు. అనంతరంగ్రామ పంచాయతీ నందలి చెత్త నుండి సంపద తయారీ కేంద్రం పరిశీలించి వర్మీ తొట్ల యందు వానపాముల ను వదిలారు. ఈ కార్యక్రమంలో రిసార్ట్స్ పర్సన్ పుల్లారెడ్డి,వివో పి ఆర్ డి వీరభద్రుడు, మేజర్ పంచాయతీ సెక్రటరీ నరసింహులు గ్రీన్ అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు.

## దిన్నెపాటి గంగమ్మ తల్లిని దర్శించుకున్న వైయస్ మనోహర్ రెడ్డి , వైకాపా నాయకులు



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపు రం కదిరి రోడ్డు సమీపంలో ఉన్న దిన్నెపాటి గంగమ్మ తల్లి ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథు లుగా పులివెందుల మున్సిపల్ ఇంచార్జి వైఎస్ మనోహర్ రెడ్డి,పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్,పులివెందుల పట్టణ కన్వీనర్ గంగా ధర్ రెడ్డి,14వ వార్డు కౌన్సిలర్ విజయ నాయుడు, వెలమవారిపల్లె రమేష్ నాయుడులు హాజరై గంగమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి ప్రత్యేక పూజలు నిర్వ హించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం ఆలయ నిర్వహకులు వారిని దుశ్శాలువాలతో, పూలహారాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగమ్మ తల్లి ఎంతో మహిమ గల తల్లి ఇక్కడ ప్రతి సంవత్సరం తిరుణాల జరపడం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎద్దుల పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అనంతరం వారు బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోళ్ల వెంకటసుబ్బయ్య, రవి, గంగాధర,కో ఆప్షన్ మెం బర్ దాసరి చంద్రమౌళి ,వెంకటాపురం గ్రామ ప్రజలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాయిలను రక్షించడం, అమ్మాయిలను చదివించడం మన బాధ్యత

### - లింగ నిష్పత్తి సమానత్వం చేయడం మనందరి బాధ్యత సీడీపీఓ శ్రీలత



ప్రజాభూమి, పులివెందుల

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పులివెందుల పట్టణం లోని ఐసీడీస్ సీడీపీఓ శ్రీలత ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాల ను శనివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మొదటి రోజులోభాగంగా పట్టణంలోని బైక్ ర్యాలీ ద్వారా బేటి బచావో ,బేటి పడావో అమ్మాయిలను రక్షించండి అమ్మాయిలను చదివించండి అనే నినాదంతో స్థానిక పూల అంగళ్లు సర్కిల్ నుండి పాత బస్టాండు వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ శ్రీలత మాట్లాడుతూ భ్రూణ హత్యలు నిర్మూలిస్తూ, అమ్మాయిల జననాన్ని స్వాగతిస్తూ, సమానత్వ లింగ నిష్పత్తి ని పెంచడం, తద్వారా దేశ ఆర్థిక అభివృద్ధి సాధించ డం జరుగుతుంది ఇప్పటికే దేశంలో అమ్మాయిల సంఖ్య తగ్గిపోయిందన్నారు.ఈ కార్యక్రమం లో మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్ రామాంజనేయులు, ఐసీడీస్ సూపర్ వైజర్ లు నాగేశ్వరి, సరిత, మెప్మా ఆర్ పి లు,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గుండె కంటి పరీక్ష శిబిరానికి విశేష స్పందన

### షుగర్ , గుండె పరీక్షలు చేయించుకున్న మున్సిపల్ ఇంచార్జ్, చైర్మన్ లు



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని జెండామాను వీధిలో ఎం,పీ యూపీ ఉర్దూ పాఠశాల లలో కిమ్స్ సెవేరా సకారంతో,మహమ్మద్ షబ్బీర్ (ముబారక్ సప్లయర్స్) ఆధ్వర్యంలో శనివారంనిర్వహించిన ఉచిత గుండె కంటి, వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ ఉచిత గుండె ,కంటి వైద్య శిబిరానికి మున్సిపల్ వైకాపా ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హఫీజ్, మాజీ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ లు హాజరై ఉచిత షుగర్ పరీక్ష గుండె పరీక్ష చేయించుకున్నారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ కొలెస్ట్రాల్ లేని సక్రమమైన ఆహారాన్ని తింటే ఎలాంటి జబ్బులు దరిచేరమ న్నారు. ఆకుకూరలు కూరగాయలు ఎక్కువగా తీసుకుంటే గుండెకు,కంటికి సంబంధించిన వ్యాధు లు దూరమవుతాయన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటే గుండె ఆరోగ్యంగా ఉంటుందన్నా రు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైకాపా నాయకు లు తదితరులు పాల్గొన్నారు.

పులివెందులలో మొదలైన నీటి కష్టాలు

## వార్డులో నీటి సమస్య తలెత్తకుండా చూడడమే లక్ష్యం

### సొంత నిధులతో రెండు నీటి ట్యాంకర్లు ఏర్పాటుచేసిన కౌన్సిలర్



ప్రజాభూమి, పులివెందుల

వేసవి సమీపించుతున్న తరుణంలో పులివెందుల పట్టణంలో నగిరిగుట్ట లో నీటి కష్టాలు మొదల య్యాయని, నీటి సమస్య తలెత్తకుండా చూడడమే తమ లక్ష్యమని 26వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీ ప్రసన్న అన్నారు. శనివారం ఆమె సొంత నిధులతో రెండు నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేసి వార్డులలో ఉచితం గా ప్రజలకు నీరును అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నక్కలపల్లి సమ్మర్ స్టోరేజ్ వద్ద పైపులైన్ సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకే ఈ ట్యాంకర్లు ఏర్పాటు చేశామన్నారు. వచ్చేది వేసవి కావడంతో ముందస్తు జాగ్రత్తగా ఈ ట్యాంకర్లను పెట్టడం జరిగిందన్నారు. నగిరిగుట్ట,వార్డులోని ప్రజలు నీటిసమస్య తలెత్తకుండా చూడడమే తమ లక్ష్యం అన్నారు. నగిరిగుట్టలోని వార్డులలో నీరు రాకుంటే ఫోన్ చేస్తే వెంటనే ట్యాంకర్లను పంపించ డం జరుగుతుందన్నారు. నీళ్లు వదిలే వ్యక్తి కి ఫోన్ చేసి చెప్తేఈ ట్యాంకర్లను అతనే మీ వీధిలో పెట్టించ డం జరుగుతుందన్నారు. ట్యాంకర్లకు ఎవరు ఒక రూపాయి చెల్లించాల్సిన అవసరం లేదని సొంత నిధులతోనే ఈ ఉచిత నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## నేటి నుండి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభంపేదవాడి ఆకలి బాధలను తెలిపేదే ఉపవాసం,

సమానత్వం,సేవా తత్వానికి నిదర్శనం రంజాన్ నెల,

ప్రజాభూమి ఒంటిమిట్ట



ముస్లిం సోదరుల పవిత్ర మాసమైన రంజాన్ భారతదేశంలో ఆదివారం నుంచి ఘనంగా ప్రారంభం కానుంది. రంజాన్ మాసంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింలు ఉపవాస దీక్షలు పాటిస్తూ, భక్తిపూర్వకంగా ప్రార్థనలు చేస్తూ, సమాజ సేవలో నిమగ్నమ వుతు న్నారు. ఉపవాసం, పేదవాడి ఆకలి బాధలను తెలిపేది, ప్రార్థనలు, దాన ధర్మాలు, మత సామరస్యంతో కూడిన ఈ పవిత్ర మాసాన్ని ముస్లిం సమాజం ఎంతో భక్తి శ్రద్ధలతో ఆచరిస్తుంది.

**రంజాన్ ప్రత్యేకత – పవిత్ర ఖురాన్ అవతరణ మాసం**

రంజాన్ మాసం ఇస్లాం మతంలో అత్యంత పవిత్ర మైనది. ఈ మాసంలోనే ఖురాన్ అవతరించిందని విశ్వా సం. అందుకే ఈ నెలను భక్తి, ఉపవాసం, ధర్మబద్ధతతో గౌరవిస్తారు. ఈ మాసంలో చేసే ప్రతి మంచి పని కర్మ ఫలితాన్ని అధికంగా ఇస్తుందని ముస్లింలు నమ్ముతారు.

**ఉపవాసం (రోజా) నిబంధనలు**: ఈ నెలలో ముస్లింలు రోజా (ఉపవాసం) పాటించడం తప్పనిసరి. ఉపవాసం ద్వారాశారీరక, మానసిక పవిత్రతను పెంచు కోవడానికి అవకాశం లభిస్తుంది. ఉదయం సహరి తీసుకున్న తర్వాత సూర్యాస్తమయం వరకు ఎటువంటి ఆహారం లేదా నీరు తీసుకోకుండా, దైవ స్మరణలో లీనమవడం ఈ ఉపవాస విధి లక్షణం. సాయంత్రం ఇఫ్తార్ తో ఉపవాసం విరమించుకుంటారు.

రంజాన్ కాలంలో చేసే ముఖ్యమైన ఆచారాలు

**తరవీహ్ నమాజులు – ప్రత్యేక ప్రార్థనలు:**

రాత్రి సమయంలో మస్జిద్‌లలో ప్రత్యేక తరవీహ్ నమాజ్ చేస్తారు. రంజాన్ నెలంతా పవిత్ర ఖురాన్‌ను పూర్తిగా పారాయణం చేయడం ఆనవాయితీ.

**సామాజిక సేవా కార్యక్రమాలు:**

పేదలకు జకాత్ (ధనసహాయం) ఇవ్వడం. అనాథలకు, ఆకలితో ఉన్నవారికి భోజనం అందించడం. మస్జిద్‌లలో పెద్ద మొత్తంలో ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం. దివ్యాంగులకు, నిరాశ్రయులకు సహాయ కార్యక్రమాలు నిర్వహించడం.

**లైలతుల్ కదర్ శక్తి రాత్రి:** రంజాన్ చివరి పది రాత్రుల్లో లైలతుల్ కదర్ రాత్రి అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. ఈ రాత్రి చేసే ప్రార్థనలు వేలాది నెలల ఆరాధన కంటే గొప్పవిగా ఉంటాయని విశ్వసిస్తారు.

**ఇఫ్తార్ విందులు – మత సామరస్యానికి ప్రతీక:** ప్రతి రోజు సాయంత్రం ముస్లింలు ఇఫ్తార్ విందులు నిర్వహిస్తారు. ఈ విందుల్లో వివిధ మతాల ప్రజలు కూడా పాల్గొని సామరస్యాన్ని ప్రదర్శిస్తారు. ఖజూరాలు, ఫలహారం, ప్రత్యేక వంటలతో ఇఫ్తార్ వేడుకలు ఎంతో ఉల్లాసభరితంగా ఉంటాయి.

**ఈద్–ఉల్–ఫితర్–ఆనందోత్సవానికి నిదర్శనం:** రంజాన్ ముగిసిన తర్వాత ఈద్–ఉల్–ఫితర్ పండుగను ఘనంగా జరుపుకుంటారు. ఈరోజు ప్రత్యేక ఈద్ నమాజ్ నిర్వహించి, కుటుంబ సభ్యులతో, స్నేహితులతో పండుగ సంబరాలను ఆనందంగా గడుపుతారు. కొత్త బట్టలు ధరిస్తారు, తీపి వంటలు తయారు చేసి, ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేస్తారు.

**రంజాన్ సందేశం – మానవత్వానికి ప్రాధాన్యత:** రంజాన్ మాసం కేవలం ముస్లింలకు మాత్రమే కాకుం డా, ప్రపంచ మానవ సమాజానికి ప్రేమ, క్షమా భావం, సహానుభూతి, సమానత్వం అనే విలువలను నేర్పించే పవిత్ర సమయం. ఉపవాస దీక్ష, ప్రార్థనలు, ధర్మదానం, మత సామరస్యంతో ఈ మాసాన్ని ఘనంగా జరుపు కుంటూ, సమాజంలో మానవీయతను పెంపొందించు కుందాం.

## మాదిగల చర్మా కారులకు పారిశ్రామిక వేత్తలగా ఎదగాలి

### -లిడ్ క్యాప్ డైరెక్టర్ గొడుగునూరు రాజశేఖర్

ప్రజాభూమి పోరుమామిళ్ల:



కడప జిల్లా బద్వేల్ నియోజక వర్గం లో 7 మండల పరిధిలోఅట్టడుగున ఉన్న మాదిగల చర్మా కారులకుపారి శ్రామిక వేత్తలుగా ఎదగాలని లిడ్ క్యాప్ డైరెక్టర్ గొడుగునూరురాజశే ఖర్ పేర్కొన్నారు. ఆయన పోరుమా మిళ్లలో ఆయన మీడియాతోమాట్లా డుతూమాదిగల చర్మా కారులకు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి వారి జీవన విధానాన్ని మర్చాలని గొప్ప ఉద్దేశముతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2014ఎన్నికలలో లిడ్ క్యాప్ నకు,110కోట్లరూ పాయలతో నిధులను కేటాయించి లిడ్ క్యాప్ ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చెయ్యాలనే ముఖ్య ఉద్దేశముతో చదివి డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన నిరుద్యగా యువతకు సబ్సి డి లోన్స్ ఇవ్వాలని 7,50,000ల తో మొబైల్ వ్యాన్, ద్వారా వ్యాపార ముతో వారు స్వతంత్రంగా బ్రతుకు తూవారి తల్లిదం డ్రులకు కూడపట్టణంలో రోడ్డు ఇరువైపుల చెప్పులు కుట్టే వారికి వృత్తి పరంగా ఎండలో కూర్చుని చెప్పుల కుట్టే వారికి ఒక ఫాన్సీ గొడుగులు, పనిముట్లు,లెదర్, కొనుగోలు చేసి ఇచ్చి వారి జీవితాల లో సంతోషమును నింపాలని, వారి జీవనోపాధి నిమిత్తమై అనేక రకాల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా 2018 పైలట్ ప్రాజెక్ట్ గా అప్పటి కడప జిల్లా తెలుగు దేశము పార్టీ అధ్యక్షుడు, ఇంచార్జి రెడ్డి ప్ప గారిశ్రీనివాసరెడ్డియ ొక్కసహయ సహకారాలతో, లిడ్ క్యాప్ డైరెక్టర్ గొడుగునూరు రాజశేఖర్ మరియు సిఎల్ఆర్ఐ చెన్నై ఆధ్వర్యములో కడప జిల్లా మండలలో సర్వే చేసి రిపోర్ట్ను కూడ అప్పటి కలెక్టర్ హరి కిరణ్ కి ఇవ్వడం జరిగిందన్నారు .బద్వేల్ మండలం చేన్నంపల్లె పొలం సర్వే నంబర్ 1580/ బి. విస్తీర్ణం 3. 64 సెంట్లు 2018 ప్రభుత్వ స్థలం మాదిగ చర్మకారుల జీవనోపాది నిమిత్తం లెదర్ స్కిల్ ట్రైనింగ్ సెంటర్( భవనం) నిర్మించుకొనుటకు లిడ్ క్యాప్ ద్వారా సీఎఫ్ సి సెంటర్ ఏర్పాటునకు పై సర్వే నంబర్ గల స్థలమును కేటాయించడంజరిగింద న్నారు.2018 సం: రములో పై సర్వే నెంబర్ గల పోలములో తెలుగు దేశము పార్టీ ప్రభుత్వంలో తిరిగి లిడ్ క్యాప్ భవనం ఏర్పాటు చేసి మాదిగలకు కామన్ పేసిలిటి సెంట ర్ ఏర్పాటు చేసి మాదిగలకువ్యాపా ర నిమిత్తం అక్కడి వారికి అవకాశం కల్పించాలని మా మాదిగ చర్మకారు ల మీద యువతీ యువకులకు ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటునకు 1ఎకరం స్థలం భవనమునకు 2.50 సెంట్లు మాదిగ కుటుం బాల వారిని గృహ నిర్మాణం ఏర్పాటు మరియు అను మతి లిడ్ క్యాప్ ద్వారా కేటాయించి మా మాదిగల కు వ్యాపారము చేసు కొనుటకుజీవ నోపాధి కి స్థలం మంజూరు చేయ వలసినది కోరడమైనది. ఈకార్యక్ర మంలోరాష్ట్ర మాజి డైరెక్టర్ గొడుగు నూరు రాజశేఖర్, చింతలచెర్వు మాజి ఉప సర్పంచి గొల్లపల్లి మల్లయ్య, దళిత నాయకులు ఒబయ్య, బాలయ్య,జి.జయరాజు, ఆర్ ఒబయ్య, గోపయ్య మరియు దళిత నాయకులు పాల్గొన్నారు.

## పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ మండల అధ్యక్షుల ఎంపిక

### నియామక పత్రాలు అందజేసిన డిసిసి అధ్యక్షురాలు విజయ జ్యోతి, నియోజకవర్గ ఇన్చార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల నియోజకవర్గ మండల అధ్యక్షులను శనివారం వైయస్సార్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో డీసీసీ అధ్య క్షురాలు విజయ జ్యోతి , పులివెం దుల నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి ,మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షు లు దాదా గాంధీ చేతుల మీదుగా నియామక పత్రాలను మండల అధ్యక్షులకు అందజేశారు. పులివెందులమండల అధ్యక్షులుగా తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి, చక్రాయ పేట మండలాధ్యక్షు లు మూలం రెడ్డి రామాంజనే యరెడ్డి, లింగాల మండలాధ్యక్షులు ఎం.శివ శంకర్ రెడ్డి, వేంపల్లి మండలాధ్యక్షులు బీగాల రామకృష్ణ, సింహాద్రిపురం మండలాధ్యక్షులు గుండ్రెడ్డి ఆనంద్ రెడ్డి, తొండూరు మండలాధ్యక్షులు కె.వినోద్ కుమార్ రెడ్డి,వేముల మండలద్యక్షులు సి.వెంకటేష్ బాబు లు నియమాక పత్రాలను అందుకున్నారు. ఈ కార్యక్ర మంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మూలంొ ెడ్డి ధృవకుమార్‌రెడ్డి మాట్లాడుతూ పులివెందుల నియోజక వర్గంలో కాంగ్రెస్ ను బలోపేతంచేయడ మే లక్ష్యంగా మనందరం కలిసికట్టుగా పనిచేయా లన్నారు. అదేవిధంగా ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తు, ఎపిసిసి మీడియా సెల్ చైర్మన్ నర్రెడ్డి తులసి రెడ్డి , డిసిసి అధ్యక్షురాలు విజయ జ్యోతి సలహాలు , సూచనలతో కాంగ్రెస్ పార్టీ ని ప్రజల్లోకి తీసుకు వెళ్లి పార్టీని బలోపేతం చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేం దుకు మనమంతా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేయడమే మన లక్ష్యమన్నారు.

## ప్రజలదాహార్తి తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. పట్టణంలోని శ్రీలక్ష్మి కృష్ణ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో అంబకపల్లి రోడ్డు సమీపంలోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు వద్ద ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మానవత సంస్థ చైర్మన్ డివి. కొండారెడ్డి, ఆగ్రో సంస్థ మేనేజర్ సిద్ధారెడ్డిలు ఈ కూలింగ్ వాటర్ చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ప్రజల దాహార్తి తీర్చేందుకే ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం నిర్వాహకులు కృష్ణమూర్తి మాట్లా డుతూ ఈ చలివేంద్రంవేసవి ముగిసేంతవరకు ఈ చలివేంద్రం ప్రజల దాహార్తిని తీరుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా దీనబంధుఆశ్రమానికి కృష్ణమూర్తి ఒక బియ్యం బస్తాను వితరణగా అందించారు. కార్యక్రమంలో ఎస్పిఎస్ఆర్ యజమాని చంద్రశేఖర్ రెడ్డి, పెన్షనర్ల సంఘ అధ్యక్షులు ఏ. వి. గోపాల్ రెడ్డి, మానవత అధ్యక్ష, కార్యదర్శులు జయరాజ్, గంగిరెడ్డి లతోపాటు డివి కొండారెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, సి. వి. రంగారెడ్డి, జి. చంద్రశేఖర్ రెడ్డి, శివరామి రెడ్డి, విశ్వనాథరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, ట్రెజరర్ హరిశ్చంద్రా రెడ్డి, శ్రీనివాసరెడ్డి, జయప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వార్డుకు సమస్య లేకుండా నీరు అందించడమే లక్ష్యం

### నీటి సమస్య రాకుండా శాశ్వత పరిష్కారం చేస్తాం మున్సిపల్ చైర్మన్ ,వైస్ చైర్మన్

ప్రజాభూమి, పులివెందుల



ప్రతి వార్డుకు నీటి సమస్య తల్లత్తకుండా చూడడ మే లక్ష్యమని, నీటి సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చేస్తామని, నక్కలపల్లి సమ్మర్ స్టోరేజ్ వద్ద పనులు దగ్గరుండి చేయించామని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్,వైస్ చైర్మన్ హఫీజ్ లు శనివారం నక్కల పల్లె సమ్మర్ స్టోరేజ్ లో పైప్ లైన్ లీకేజ్ పనులను అధికారులతో కలిసి దగ్గరుండి చేయిం చడం జరిగిందన్నారు. పులివెందుల్లో ఇప్పటికే నీటి సమస్య తలెత్తిందని ట్యాంకర్ల ద్వారా ప్రజలకు ఇబ్బంది కలగకుండా నీళ్లు అందిస్తున్నామన్నారు. నక్కలపల్లి సమ్మర్ స్టోరేజ్ పైప్ లైన్ శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. పైపులలో పూడిక ఇరకపోవడంతో పైపులు డ్యామేజీ అవుతున్నాయని అలా జరగకుండా శాశ్వత పరిష్కారం చేసి పులివెందులకు రోజు మార్చి రోజు నీళ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈరోజు అక్కడే ఉండి పనులు పూర్తి చేయించడం జరిగిం దన్నారు ఆదివారం నుండి వార్డులలో నీళ్లు యధావిధిగా అందించడం జరుగుతుందన్నారు. పైపులైన్ శాశ్వత పరిష్కారానికి ఎంపీ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరింప చేసేందుకు కృషి చేస్తామ న్నారు. మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి నీటి సమస్యపై ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడుతూ పనులను వేగవంతం చేయాలని సూచిస్తున్నారన్నారు. ఇప్పటికే అధికారులు రెండు రోజుల నుంచి అదే పని మీద ఉండి త్వరితగతిన పనులు పూర్తి చేశారన్నారు.

